శ్రీ

ఆంధ్రసాహిత్య

పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౨౨ { శ్రీముఖనామసంవత్సరము. మార్గశిరపుష్యమాసములు. } సంచిక ౫.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యరావుచేఁ బరిషత్కార్యాలయమునఁ

బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

విడిసంచిక రు 0-౮-0.

1934.

విషయసూచిక.

1. న్న, మ్మ, లాగమములా? లేక యాదేశములా? ... ౧౫౩ - ౧౫౬
ఉ. ప్ర. అయలసోమయాజుల నరసింహశర్మగారు.

2. అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రము ... ... ౧౫౭ - ౧౬౮
ఓరుపల్లి అచ్యుతరావుగారు, ఎం. ఏ. ఎల్. టి.

3. వేణీసంహారే భీమస్వనాయకః ... ... ౧౬౯ - ౧౭౦
యం. సూర్యనారాయణమూర్తిగారు.

4. ఆంధ్రభాషాస్వరూపవిచారము ... ... ౧౭౧ - ౧౮౦
పుల్య ఉమామహేశ్వర శాస్త్రిగారు.

5. గ్రంథస్వీకారము ... ... ౧౮౧ - ౧౮౪

6 అహాదనకరశాసనము ... ... ౧౮౫ - ౧౯౬
కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

7. ఆర్తరత్నామణి ... ... ౧౯౭ - ౨౦౧
వడ్డాది సుబ్బారాయఁడుగారు.

8 పరమగురుప్రశంస ౨౦౨

9. సింహాసనద్వాత్రింశిక. ... ... 121 - 128
కొరవి గోపరాజు.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨. { శ్రీముఖనామసంవత్సరము మార్గశిరపుష్యమాసములు. } సంచిక ౫.

న్ను, మ్ము, లాగమములా? లేక యాదేశములా?

(ఉ. ప్ర. అయలసోమయాజుల నరసింహశర్మగారు, కలవరాయి.)

"నా" అను ప్రాతిపదికకు ద్వితీయావిభక్తి వివక్షయం దేకవచనబహువచనములందు "అమ్" "శస్" అను ప్రత్యయములు రాఁగా "న్ను, మ్ము, హ్రస్వశ్చాదే రమిశశిచ" అనుచిన్తామణిసూత్రము ననుసరించి యేకవచన బహువచనములందు వరుసగ "న్ను, మ్ము" అనునవి రాఁగా-

"టిజ్మధ్య శేషషష్ఠీషు కర్మప్రవచనీయజవిభక్తిః । కించిత్ప్రశంసనాద్యుత నన్త్రాపయదాతిదాశిమేవాంశ్చ, క్వాకిలతూష్ణీ మాద్యా నభిదధతి కలా ద్రుతో న యేషాం స్యాత్" అను సూత్రనియమమువలన ద్రుతము చేరఁగా "న్ను, మ్మ్వా, హ్రస్వశ్చాదే రమిశసిచ" అను సూత్రముచేతనే "నా" అనుచో హ్రస్వమును "ఏతదో ర్బహుత్వే మః" అను సూత్రముచే బహువచనమున మాదేశమును రాఁగా నన్నును మమ్మును అనురూపములు సిద్ధించుచున్న వని చిన్తామణిప్రకాశికయుఁ దద్వ్యాఖ్యలును దెలుపుచున్నవి.

కొందఱు "న్నుమ్మ్వా హ్రస్వశ్చాదే రమిశసిచ" అనుసూత్రమునకు "అవి

శసిచపరే న్నమ్మా వేతౌ స్తః" అని వ్యాఖ్యానము చేసికొని న్న మ్మ లాదేశ ములు కావనియు నాగమము లనియు వ్రాసియున్నారు.

అనఁగా నాప్రాతిపదికకు ద్వితీయవిభక్తియందు "సుఔజస్" అనుమొద లగు సంస్కృతమర్యాద ననుసరించి అమ్, శస్, లు రాఁగా వానికిఁ బూర్వ మున న్నమ్ము లాగమముగాను హ్రస్వమును రాఁగా న+న్న+అమ్, న+ మ్మ+శస్ అనురూపములు సిద్ధించు ననియు కాఁగా "నపదాన్యవ్యయ సుప్తిఙ్క్త్వాతుమునా మనకృత్తేస్తి వాక్యంతు" అనుసూత్రనియమముచే అమ్ శస్ అనునవి లోపించు ననియుఁ దరువాత, ఏకవచనమున 'కూర్చిలనున యోర్భవే ద్వితీయాతు' అనుసూత్రముచే ద్వితీయావిభక్తి ప్రత్యయ మగు ను రాఁగా త్రిజ్ఞధ్యేత్యాదిసూత్రముచే ద్రుతాంతత్వము సిద్ధించును— కాఁగా, ఏకవచనమున నన్ను నను అనురూపము సిద్ధించును. బహువచనమున "లుజసోలశసోలాన్తాత్" అనుసూత్రముచే ల సిద్ధించు చుండఁగా "భూయ ఉభయార్థవాచీ యః కశ్చి ద్భవతి నిత్యబహువచనః తస్య జసో ము శసోలః" అను సూత్రముచే శస్సునకు, తిరిగి "ల" అను ప్రత్యయము విధించుట వ్యర్థమయి యీశబ్దమునకు 'ల' అనుప్రత్యయము రా దని తెలుపు చున్నది. అక్కతమున శస్నకేమియు నాదేశము రామింజేసి "నపదా న్యవ్యయ" అను సూత్ర నియమము ననుసరించి శస్సునకుఁ దెనుఁగునఁ బ్రవేశము లేమిచే లోపించు ననియుఁ దరువాత"త్రిజ్ఞధ్యే"త్యాదిసూత్రముచే ద్రుతాంతము కాఁగా మమ్మును అనురూపము సిద్ధించు ననియు వీరియాశయము. భారత మున నన్నయభాగమున మమ్మును అనురూపములకే ప్రయోగము గాని మమ్ములను అనురూపములకుఁ బ్రయోగము లేమి వాస్తవము. ఉభయపక్ష ములువా రంగీకరించినవిషయముకాన జ్ఞాపన సిద్ధాన్తవిషయము, కాని, ఇందు న్న, మ్మ, లాగమములు, అని బ్రహ్మశ్రీ వఝల చినసీతారామస్వామిశాస్త్రి గారు చిన్తామణిః విషయపరిశోధనమున వ్రాసియున్నారు. ఆదేశము లని ప్రాచీ నులయాశయము. ఇం దెయ్యది రమ్యమును వైయాకరణసమ్మతమును, చిన్తా మణియభిప్రాయమో తెలుపుటయే యీ నావ్యాసాభిప్రాయము.

ఈరెండుపక్షములలోను నాగమము లనువారు- అమి, శసి, అని విభక్తి భేద ముండుటయే యాదేశములు కా వనుటకు ముఖ్యాధారము. "త్మసి న్నితి నిర్దిష్టే పూర్వస్య" అనుసూత్రము వీరివాదమును దృఢపఱుచుచున్నది.

కాని సంస్కృతవ్యాకరణమున నిట్టివిభక్తిభేదము నన్వయము కానంబడు చున్నది. చూడుఁడు:—

"సదిరప్రతేః ౮-3-౬౬" ప్రతిభిన్నా దుపసర్గా త్సదేః సస్య షస్యాత్. ఇచ్చో పంచమికి షష్ఠ్యర్థము సుప్రసిద్ధము. కాన, తదనుసారి యగు తెనుఁగువ్యాకరణ మిట్టివిభక్తిభేదాన్వయము నంగీకరించు ననవలయును.

చిన్తామణిప్రణాలిక కియ్యది విరుద్ధ మనుటయుఁ గుదురదు. ఏలన, చిన్తామణి సూత్రములుఁగూడఁగొన్ని విభక్తిభేదము లేక యన్వయింపవు. చూడుఁడు—

"స్వన్తాన్నామ్నః కుర్నో ర్బహువచనే॥

ఇచ్చో-పంచమికి షష్ఠ్యర్థము చెప్పక యన్వయము కుదురదు.

కాన విభక్తిభేదాన్వయము చిన్తామణిప్రణాలికావిరుద్ధము గాని వైయాకరణవిరుద్ధము గాని కాఁజాలదు.

ఇఁక వైయాకరణులు ముఖ్యముగ వివక్షించు లాఘవ మాగమపక్షమున నున్న. ఏలన నాదేశపక్షముకంటెఁ గ్లిష్టకల్పనయు నెక్కుడు ప్రక్రియయు నాగమపక్షమున నుంట విశదము.

ఇఁకఁ దెనుఁగు వైయాకరణుల యాశయ మెద్దియో విచారింతము. చిన్తామణికి వ్యాఖ్యాన మగు నహోబలపండితీయము గూడ నాదేశ మనియే నుడువుచున్నది. అక్కతమున నే "అనాదిషు విభక్తిష్వాతో వా" అనుసూత్రమునకు నన్నుఁ + అడిగె. అనునది లక్షణముగ నిచ్చియున్నాఁడు. కాఁగా న్ను అనునది ద్వితీయావిభక్తిప్రత్యయ మనుట స్పష్టము. బాలసరస్వతిగూడ పైలక్ష్యములనిచ్చి సంధితదభావపక్షముల 'నన్నడిగె, నన్నునడిగె' అని లక్ష్యముల నిచ్చియున్నాఁడు. అప్పకవికూడ నియ్యవియే లక్ష్యములుగ నీరీతి నిచ్చియున్నాఁడు. బాలవ్యాకరణకర్త యగుచిన్నయసూరియు "ప్రథమేతరవిభక్తిశత్రర్థచువర్ణకంబం దున్న యుకారమునకు సంధి వైకల్పికంబు" అను సూత్రమునకు లక్ష్యముగా న్ను అనునది ప్రత్యయముగాఁ దలఁచి సంధితదభావములకు 'నన్నడిగె, నన్నునడిగె' యనునవి లక్ష్యములుగా నిచ్చియున్నాఁడు. కాన నితఁడును న్ను, అనునది యాదేశ మనియే భావించియున్నాఁడు.

ప్రౌఢవ్యాకృతియందుఁగూడ ద్రుతస్వరూపనిరూపణమున "నన్ను ను" అనుచో ను అనుద్రుత మాగమమాత్రిక మైన దని నిరూపించియున్నాఁడు. కాఁగా

ద్రుతాగమము ప్రత్యయమునకుఁ గాని ప్రకృతికి లేదు గదా! కాన "న్ను" అనునది ప్రత్యయ మనవలయును. కాఁ గా నాదేశము కా దన్న "న్ను" అను దానికిఁ బ్రత్యయత్వము లేదు. చూడుఁడు-ఆగమాత్మక మైన నకారమునకు నన్నును, నాచేతను, చదువుచున్నాను, చదువుదును.

కాఁగా "న్ను" ప్రత్యయము (ఆదేశము) అనకతప్పదు. ఇంతియకాక, నన్నునునడిగె, మొదలగు నాగమపక్షసంధ్యభావరూపములకుఁ బ్రయోగము లేమియుఁ బైయంశమునే నిరూపించుచున్నవి.

ఆదేశపక్షము విభక్తిభేదముచే, చిన్తామణియు నవ్యవ్యాకరణములు నన్వయము నంగీకరించుటఁ జేసియు, చిన్తామణిప్రణాళి ననుకూల మగుటఁ జేసియుఁ దెలుఁగువైయాకరణసమ్మత మగుటఁ జేసియు గ్రాహ్యమైన దనియుఁ బ్రయోగ విరుద్ధ మగుటఁ జేసియుఁ గ్లిష్టకల్పన మగుటఁ జేసియు, లాఘవము లేమిఁ జేసియుఁ దెనుఁగువైయాకరణులకు విరుద్ధ మగుటఁ జేసియు నాగమపక్ష మయుక్తమనియు నాయాశయము.

గుణగణగ్రాహులగుపాఠకులు తప్పులున్న సైరించి నా కేరీతినైనఁ దెలియఁబఱుప వేఁడికోలు.

అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రము.

ఓకుమళ్ల అచ్యుతరావుగారు, ఎం. ఏ., ఎల్.టి., రాజమహేంద్రవరము.

అల్లసాని పెద్దనార్యునిగుఱించి యు నాతనిసుప్రసిద్ధగ్రంథ మగుమనుచరిత్రను గుఱించి యుఁ జాలమంది విద్యార్థికులును బండితులును విమర్శించియే యున్నారు. గ్రంథవిమర్శనము నాధునికపద్ధతులలోఁ బ్రారంభించినది లగాయితు పెద్దనమనుచరిత్రయు దానికిఁ బోటీగా రామరాజభూషణునివసుచరిత్రయు గ్రంథవిమర్శకులదృష్టిని నాకర్షించియే యున్నవి. శ్రీ విస్సేటి రామచంద్రరావు B. A., B. L., గారు "మను వసుచరిత్ర రచనావిమర్శన ము"ను నొక మేలైన విమర్శనమును 1899 సం॥రములోఁ బ్రకటించియున్నారు విమర్శకాగ్రేసరులగు బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులుగారు 'మనువసుప్రకాశిక' యనునొక చక్కనివిమర్శనము నుపోద్ఘాతముగ 1902 సం॥లో రచించి దానినే తిరిగియాంధ్రపరిషత్పత్రికలో ఆ 1923 సం॥లో "అల్లసానిపెద్దనార్యకవిత్వతత్త్వమను"నొక వ్యాసరూపమునఁ గ్రోడీకరించి సంపూర్ణముగను సంక్షేపముగను మనుచరిత్రమునుగుఱించి వారియభిప్రాయములను జెప్పిరి.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మనుచరిత్రకుఁ జక్కని పీఠిక వ్రాసియున్నారు ఇంక వఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారు, వేదము వేంకటరాయశాస్త్రిగారు, కేతవరపు వేంకటశాస్త్రిగారు, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు మున్నగువారు తమగ్రంథములలో మనుచరిత్రను గుఱించి యానుషంగికముగ రచించిరి. ఇట్లీ కవివరుని కావ్యవిషయ మాంధ్రలోకమునఁ జిరపరిచితమై యున్నది.

పైనఁ జేర్కొనిన విద్వాంసుల విమర్శనములను గొంతవఱకుఁ జదివితిని. శ్రీ॥ వి॥ రామచంద్రరావుగారు మనుచరిత్రను జక్కగా విమర్శించుచు వసుచరిత్రమునందలి కించిల్లోపముల నతిమాత్రముగ నుగ్గడించినకతన శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు పైవిమర్శనకుఁ బ్రతివిమర్శనముగ మనుచరిత్రములోని దోషలేశముల విస్తరించి వ్రాసిరి. వీరిద్దఱొకవిధముగ విమర్శనద్వంద్వయుద్ధముఁ జేసిరని చెప్పవచ్చును. కాని రామచంద్రరావుగారిచ్చటను గోపావేశమున మృదుత్వము తప్పి పరుసోక్తుల దూషింప లేదు. బ్రహ్మయ్యశాస్త్రిగారన్నో

విమర్శకున కుండవలసిన శాంతచిత్తతయు, నిష్పక్షపాతబుద్ధియు విడనాడి కేవలము పురోభాగి దృష్టిని రంధ్రాన్వేషణమే ముఖ్య కర్తవ్యముగ నెంచిరో యను సంశయము పొడమునట్లు నిజమైన స్వల్పలోపములఁ బెంచియు, ననేకములగు నపోహములు, నపార్థములు, నపవాదములుఁ గల్పించియుఁ దమ విమర్శనాచాతుర్యమున నొక్క విపరీతవిమర్శనము గావించియుండిరి. వీరి వ్యాసమును సావధానముగఁ జూడఁగ నాకు వెనుకఁ జదివిన యొకచిన్నవిచిత్రకథ జ్ఞప్తికి వచ్చినది.

'అరిస్టైడీసు' అను గ్రీకుమహాపురుషుఁడు నిత్యన్యాయైకశీలుఁ డగుటచే న్యాయమూర్తి యని పిలువఁబడుచుండెడివాఁ డఁట. (Aristides the just) కొండొక కాలమున కీన్యాయమూర్తిని దేశమునుండి వెడలఁగొట్టుట కాతని శాత్రవులు ప్రయత్నించి, యతనిపై నొక యభియోగముఁ దెచ్చి ప్రజానుమోదముఁ బడయుటకై యెన్నికలు గావించిరి. అపు డొక చదువురాని పౌరుఁడు తన 'యెన్నికచీటి' (vote) మీఁదఁ బేరు వ్రాయలేక తనదగ్గఱఁ గూర్చుండియున్న పురుషునిఁ జూచి "అయ్యా! దీనిపై నారిస్టైడీసుపేరును వ్రాయుఁడ"ని కోరెను. అంత నాపురుషుఁడు "ఏమయ్యా! అరిస్టైడీసును బహిష్కరించుచున్నావు. అతఁడు నీకేమి యెగ్గొనరించె?" అన నాపౌరుఁడు "అయ్యా! ఆతఁడు నాకేమియు నపకారముఁ జేసి యుండలేదు కాని సమస్తజనులు నాతని 'న్యాయమూర్తి' యని పిలుచుచుండుటచే నాకొకవిధమైన విసువును, నసూయయుఁ గలిగినవి. అందుచే నాతని బహిష్కరింపఁదలఁచితి" ననియెను. ఆపురుషుఁడే 'అరిస్టైడీసు' అని యాపౌరునికిఁ దెలియదు. అప్పుడు అరిస్టైడీసు చీటినిఁ దీసికొని తన పేరు దానిపై వ్రాసి పౌరున కిచ్చివేసెను.

బ్రహ్మయ్యశాస్త్రిగారివిమర్శన మీమాదిరిగా నుండనోపును! 'ఆంధ్రప్రపంచమంతయు ననేకవిధములఁ బెద్దనార్యుని మహత్తరకావ్యము నుగ్గడింప, వీరికి విసువు గలిగి యొకవిలక్షణమైన విమర్శనవ్యాసమును వ్రాయనెంచిరా యను సందేహము గలుగుచున్నది. లేనియెడల విమర్శకాగ్రేసర బిరుదాంకితులు, సునిశితమేధావంతులు, నాంధ్రగీర్వాణభాషాకోవిదులు, సూక్ష్మగ్రహణపారీణులు నగు శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారిట్టిజుగుప్సాకర మగుకార్యముఁ జేయుట కెట్లు గడంగిరో తెలియకున్నది.

ఇప్పటివఱకు నితరులు వ్రాసిన విమర్శనలఁ బరామర్శించి వారివాదములను సిద్ధాంతములను బ్రత్యేకముగఁ బ్రతిఘటించి వారివిమర్శనములకుఁ బ్రతివిమర్శనములను రచియించి ద్వంద్వయుద్ధము సేయు నభ్యాసముఁ గలవాఁడను గాను. ముందెన్నఁడును నట్టినేర్పు కలిగించుకొనుట కుద్దేశము గూడ లేదు. అట్లైనచో బ్రహ్మయ్యశాస్త్రిగారివిమర్శనముఁ బ్రత్యేకముగాఁ బరిశీలించి తప్పొప్పులను విమర్శించుట కవసరమే మనిన నేను బైనసూచించినట్లు శ్రీశాస్త్రిగారు వారి యపారశేముషీవైభవమును బెద్దనార్యునియందు లోపములను గనిపెట్టుటకును గల్పించుటకును వినియోగించి, గోరంతలు కొండంతలు చేసియు నపార్థములఁ గల్పించియు, నపవాదబాహుళ్యమున రోఁత గలుగునటులు ప్రేరేపించియు ననేకవిధముల నిష్పాక్షికబుద్ధిని విడనాడి యన్యాయ మగువిమర్శనముఁ గావించిరి. కావున నేతత్ప్రతివిమర్శనకార్యమున కేను బూనుకొనవలసి వచ్చినది. సుహృదయులు మన్నింతురుగాక!

శ్రీశాస్త్రిగారి విమర్శనము నాల్గుశీర్షికల క్రింద విభజింపవచ్చును.

i. కథాసంవిధానము, ii. రసము, నీతి. iii. పాత్రపోషణము. iv. శైలి.

i. కథాసంవిధానము:—మనుచరిత్రమునందలి కథాసంవిధానము గుఱించి శ్రీశాస్త్రిగారు వ్రాసినవిషయములు. "స్వారోచిషమనుసంభవము రసనమంచితకథల నొప్పునది గానఁ దనరచన కనుకూల మఁట. 'సహజముగ రసనమంచితత్వము గలకథ లేవో యెంచికొని వానిని దనరచనలోఁ బెట్టి రసము పుట్టించు సామర్థ్యము తనలో నంతగ లేదు." ఈవిధముగాఁ బెద్దనార్యునికథాసంవిధానముఁగూర్చి శ్రీశాస్త్రిగారు వ్రాసిరి. మనుచరిత్రకథ నెంచికొనుటలోఁ బెద్దనార్యుని కెంతమాత్రము నధికారము లేదనియు, నాపనిని శ్రీకృష్ణదేవరాయలవారే చేసి పెద్దన్నను బ్రబంధము రచియింపుఁడని యాజ్ఞాపించిరనియు మనుచరిత్రము జాగ్రత్తగాఁ జదివినవారికి స్పష్టమగును. అది యట్లుండ నీవాదమెంత నీరసముగా, నెంత విపరీతముగా నున్నదో యోజింపుఁడు. మహాకవులు రసవంతమైన కథల వెదకికొని కావ్యములు రచియించుటకుఁ గారణము వారు రసహీనము లగుకథలను రసవంతములుగఁ జేయ లేక పోవుట యేయని శ్రీశాస్త్రిగారి మతము. కాళిదాసు, భవభూతి, షేక్సుపియరు, మిల్టను మున్నగుమహాకవులు శ్రీశాస్త్రిగారిమాటలు వినినచోఁ దలలు వంచుకొని సిగ్గుపడవలసినదే! ఏలయన నీమహాకవులందఱు రసవత్తరమైన కథలనే వెదకి వానిని నాటకము

లుగాఁ గాని ప్రబంధములుగాఁ గాని వ్రాసినవారే. వీరిపనివంటిపనిని శ్రీ శాస్త్రులుగారు నిరసించుట చాల నాశ్చర్యముగ నున్నది. ప్రపంచములో ధనికులును దరిద్రులును జక్కనిపిల్లలను వెదకి వివాహములు చేసికొందురు. శ్రీ శాస్త్రిగారు చెప్పినకారణ మేమనఁగా వారు కురూపులగు పిల్లలకు నగలు నాణెములు పెట్టి దృష్టి కింపుగాఁ జేయలేరు గాన సహజసౌందర్యముగల పిల్లలనే వెదకి పెండ్లియాడుచున్నా రని. ఈవాదము గుఱించి యింతకంటె నెక్కువగ వ్రాయనక్కఱలేదు. కేవలము జ్ఞానశూన్యుఁడు గాని యేమనుజుఁ డైనను శ్రీ శాస్త్రిగారివాదము నంగీకరింపఁ డని నొక్కి వక్కాణింపవచ్చును.

ఇఁకఁ బెద్దనార్యుఁడు చేతగానివాఁడై రసనముంచిలేకథలతో నొప్పారు స్వారోచిషమనుసంభవ మనుకథను గ్రహించి ప్రబంధము రచింపఁబూనెను. కాని "మూలమునందున్న కథనైనను సందర్భశుద్ధిగఁ జెప్పలేకపోయినాఁడు." ఇది శాస్త్రిగారి యభిప్రాయము. దీనికి వారిచ్చిన హేతువులు.

కుతపకాలము - మధ్యాహ్నము. ప్రవరునియింటఁ గుతపకాలమున- అనఁగా, పదునొకొండు-పండ్రెండుగంటలమధ్యను- ఒకయోగసిద్ధుఁడు వచ్చి యాతిథ్యము నొందె నని కాన్పించుచున్నది. భోజనానంతరమునఁ గొంతసేపు ప్రసంగములు జరిపి, సిద్ధునిచేఁ బాదలేపముఁ బొంది ప్రవరుఁడు హిమగిరికిఁ బోయి, యచ్చటఁ జోద్యములు చూచి మధ్యాహ్న మైనట్లు కనిపెట్టినాఁ డని గ్రంథమందున్నది. కుతపకాలమునకు మధ్యాహ్నమునకు నడుమ నిన్నిపనులు జరుగునా? కావునఁ బెద్దన్నకాలనిర్ణయములోఁ బొరపడె నని కొందఱును, లేదని కొందఱును, వాదోపవాదములు జరుపుచున్నారు. శ్రీ శాస్త్రిగారెదిరి వాదముల నన్నింటెని ఖండించి పెద్దన్న యసందర్భము చేసె నని స్థిరపఱచిరి. ఈవాదప్రతివాదముల బుద్ధిచాతుర్యముతో నాకుఁ బని లేదు. ఈకుతపకాల విషయము పెద్దన్నగ్రంథమం దొకకళంకముగాఁ జెప్పునంతటి గొప్ప విషయమా! ఇది యీమహాప్రబంధమునం దొకతృణలేశముకన్న నల్పతరమైన యంశము గాదా? దీనిని గుఱించి మనుచరిత్రవిమర్శకు లందఱు మహాబుద్ధిశాలు లెంతెంత ప్రయాసములఁ బొందిరో చూడంజూడఁ జోద్యముగ నున్నది. ఇది యొక ప్రమాదము. అంతగాఁ బ్రజ్ఞాలోపముఁ దెల్పునది గా"దని చెప్పి శ్రీ శాస్త్రిగారే యౌదార్యముఁ గనుపఱచిరి.

౧౧ కలి యనుగంధర్వునికథ:— ఈకథను మనుచరిత్రమునఁ బెద్దన్న

సరిగా నతుక లేదని శ్రీశాస్త్రిగారి యభిప్రాయము. "ఏగంధర్వుఁడు తద్విలాసముల ము న్నీక్షించి తా నెంతయుఁ రాగాంధుం డయి" అని యీగంధర్వుని గూర్చిహఠాత్తుగ నెత్తికొనినాఁడఁట. కాని యతనిపేరు, నాతనిపూర్వవృత్తాంతము, వరూథినికిని నతనికిని నడిమలో జరిగిన మోహాతిరస్కార మిత్యాదివిషయములు కథారూపముగఁ జెప్పఁబడ లేదఁట! ఇది యొకయసందర్భ మఁట!

వరూథినీ ప్రవర సంవాదము సంపూర్ణముగ వర్ణించి, ప్రవరుఁడు వరూథినియొక్క కాముక ప్రయత్నముల నన్నింటి నుల్లంఘించి యామెను వీడి పోయె నని చెప్పి తదుపరి కథను సాగించుటలో ముఖ్యముగ మఱియొకఁడు ప్రవర వేషము దాల్చి వచ్చి వరూథినిదృష్టి నాకర్షించెననియు, నామె యాతఁడు ప్రవరుఁడే యని భ్రమపడి యాతనితో భోగించె ననియుఁ దత్కారణమున స్వరోచిపుట్టె ననియుఁ జెప్పుటయె ముఖ్యవిషయ మగును. కాని యీమాయాప్రవరుని పూర్వవృత్తాంత మంత యుఁ జెప్పుట యంత ముఖ్యము గాదు. పూర్వోత్తరసందర్భములనుఁ గథాప్రణాళికకొఱకుఁ గొంచెము సూచించినఁజాలును, మాయాప్రవరుఁడు కేవలము క్రొత్తపురుషుఁడు కాఁడని యుఁ బూర్వము వరూథినిని వరించిన యొకగంధర్వుఁ డనియుఁ గవి యొకపద్యములోఁ జెప్పవలసిన దంతయుఁ గ్లుప్తముగఁ జెప్పినాఁడు. అంతఃకథను బెంచి ముఖ్యకథ కంతరాయము గలుగఁజేయకుండుట కథాసరివిధానమున నొక గుణవిశేష మై యుండనోపు!

'కలి'యనుగంధర్వుని పేరెత్తకపోవుట యేల యని శ్రీశాస్త్రిగారు ప్రశ్నించిరి. దాని కొకకారణము నాకు స్ఫురించుచున్నది. సహృదయు లరయుదురుగాక! 'కలి' యను పే రంతమనోహర మైనది కాదు. ఈనామము సమస్తదుర్గుణసమూహసూచకము. ఈపేరిటివాఁడు స్వరోచికిఁదండ్రి యయ్యె నని చెప్పిన నగౌరవముగ నుండ నోపు నని తలఁచి కవి పే రిడ మానెనేమో! మఱియొక చిన్నసూచన, ప్రారంభములో నీస్వారోచిషమనుసంభవకథను బ్రబంధముగ రచియింపవలయు నని శ్రీకృష్ణదేవరాయలు కోరినప్పు డాచక్రవర్తి చెప్పిన ట్లీమాటలు వ్రాయఁబడినవి.

"మనువులలో స్వారోచిషమనుసంభవము ... వినవింపుకలిధ్వంసకము-" కలి ధ్వంసక మగుకథలో 'కలి' యనుపురుషుఁడు స్వరోచికిఁదండ్రి యగుట యెట్లు పొసఁగును? ఇది స్వవచనవ్యాఘాతముగ నెంచఁబడవచ్చును. ఈ

సూక్ష్మాంశమును గుఱించి సహృదయు లాలోచింతురుగాక !

iii. ఈగంధర్వుఁడు ప్రథమమునఁ బలికినపలుకు లసందర్భముగ నున్నవని శ్రీశాస్త్రిగా రాక్షేపించిరి.

"ఒక్కొకవేళఁ బద్మముఖు లొల్లమిఁ జేయుదు రొక్కవేళఁ బె,న్మక్కువ నారవింతురు క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్ ... ...సుఖంపఁగాఁదగున్"

ఈమాటలు పూర్వశరాజితుఁ డగు గంధర్వుఁడు చెప్పవలసిన మాటలు గాని తనరూపమును మార్చుకొని మఱియొకరూపము దాల్చినవాఁడు చెప్పవలసినమాటలు గావని వారి యాక్షేపణము. ఈయాక్షేపణము సమంజసముగా నేయున్నది. ఈమాటలు సందర్భమునకుఁ దగియున్నట్లు గాన్పింపవు.

ఇంక మఱికొన్ని స్వల్పాంశములను గూడ నసందర్భములుగ సూచించిరి. అచ్చరల "అస్వేదత" యొకచోట, "స్వేదత" మఱొకచోట-ప్రవరుఁడు, అప్రతిగ్రహీత యని యొకచోట, కాసుపీసములు దొరకక పోవుటచేఁ గలిగినదారిద్ర్య ప్రశంస యొకచోట-ఇత్యాది స్వల్పాంశములను మాత్రము సూచించి కథాసంవిధానమును బెద్దన్న సందర్భశుద్ధిగ వ్రాయలే దనియుఁ గథను బాడుచేసె ననియు నిర్విశిష్ట నిరసోక్తులఁ దెగనాడిరి. పై నుదహరించిన యంశములన్నియుఁ గొంచె మెచ్చుతగ్గుగాఁ దృణలేశములు నెరసులు. ఇవి కథకు నే విధమైన బాధఁ గాని యనౌచిత్యదోషము గాని యంతరాయము గాని కలుఁగఁజేసినవి కావు. ఈ స్వల్పస్ఖాలిత్యములవల్లఁ గథయందు సందర్భశుద్ధి యేమి తగ్గినది ! ఇటువంటి నలుసులు ప్రతిమహాగ్రంథమందును గొంచెమైన నుండక తప్పవు. "బళిబళి మంచిమాటయె ప్రబంధమునా జలరాశి దానిలోఁ గల నెరసుల్ గణింతురె యపారము లౌమణు లెల్లనుండఁగన్" అని కవుసాలిరుద్రయ్య చెప్పినటు లీ నలుసులను బట్టి యొక యుద్గ్రంథమునంతయుఁ దెగనాడుట విమర్శనౌదార్యమును గాని పరిమాణపరిజ్ఞానమును గాని సూచింపవు.

iv. రసము-నీతి. మనుచరిత్రము నందలి రసవిమర్శనమందును నీతివిచారణమందును శ్రీశాస్త్రిగారు చాలవఱకుఁ బొరపడినారు. వారుచేసిన తప్పిదములు బడిపిల్లలు చేయఁదగినవి కాని యనుభవశాలులును విమర్శవిశారదులు నగు శ్రీశాస్త్రిగారు చేయఁదగినవిగావు.

వీరు చేసినపొరపాట్లు సామాన్యదృష్టిని రెండు విధములుగా విభజింపవచ్చును.

1. దేశకాలపాత్రముల నాలోచింపకుండుట 2. కథాపాత్రములు వారి వారి యవస్థలతోఁ జెప్పిన మాటలను గేవలము కవిహృదయ మనియే దురభిప్రాయపడుట.

ఈ రెండు విధములగు పొరపాట్ల మూలకముగ వారీకావ్యము నీతిబాహ్య మనియుఁ దుచ్ఛశృంగార రసభరిత మనియు స్థిరపఱిచిరి. వీరి యభిప్రాయములను బ్రతిఘటించుట కాంధ్రగీర్వాణవాణీవిషయమై కొంత ప్రస్తావనగాఁ జెప్పవలసియున్నది.

ప్రపంచములో నే వాఙ్మయమును జూచినను శృంగారరసమే ప్రధానరసముగ నున్నది. ఆశృంగారరస మనేకవిధములఁ బ్రదర్శిత మగుచున్నది. దేశభేదమును బట్టి శృంగారరసవర్ణనాభేదము చూపట్టుచున్నది. పాశ్చాత్యదేశములలో శృంగారరసవర్ణనము ప్రాచ్యదేశములందలి శృంగారరసవర్ణనమును బోలదు. మన హిందూదేశములోఁ బ్రాచీనకాలము నుండియు శృంగారరసవర్ణనమునకు నాయికానాయకుల బాహ్యావయవవర్ణనము ముఖ్యవిశేషముగా నిర్ణయమైనది పురుషులలో నవయౌవనసౌందర్యము స్త్రీలలోఁ గచకుచాదివర్ణనములు శృంగారరసమున కుద్దీపనములై యుపాంగములైనవి. ఈయాచారము సంప్రదాయసిద్ధమైనది. మహాకవు లందఱు నెంత నీతిప్రబోధకులైనను గచకుచాదివర్ణన నెంతమాత్రము దుర్నీతిప్రేరక మని యెంచియుండ లేదు. ఈ సంప్రదాయము తొలుదొల్త సంస్కృతవాఙ్మయమునందుఁ బుట్టినది. సంస్కృతము మాతృక కాన దేశ్యవాఙ్మయపుత్రికలందుఁ గూడ నీవాడుకయే ప్రసరించినది కావునఁ గచకుచాదివర్ణన మీకాలము వఱకుఁ గవులలో ననివార్యమైన కావ్యరీతిగఁ బరిగణింపఁబడినది. ఇప్పుడిప్పు డాంగ్లేయసంసర్గమునఁ గొంతవఱ కీ సంప్రదాయము మాఱుచున్నది, గాని, మనదేశమందలి ప్రాచీనవాఙ్మయముఁ బరిశీలించుచున్నపు డీనాఁటి రసప్రమాణముల నుపయోగపఱుచుట యన్యాయము.

మఱియు వాఙ్మయాభిరుచిప్రమాణములు ప్రతిదేశమందును గాలభేదమునుబట్టియు భేదించుచుండును. వాఙ్మయాభిరుచి కాలానుసరణమై యనేక కారణములచే మాఱుచుండును. ఈభేదములఁ గూడ వాఙ్మయవిమర్శకులు గుర్తించుచుండవలెను. మన యాంధ్రదేశములోఁ బండ్రెండవశతాబ్దమునకును బదునాలవశతాబ్దమునకు సారస్వతమున విభిన్నత విస్పష్టముగాఁ గాన్పించుచు

న్నది పదునాఱవశతాబ్దినుండి యీయిరువదవశతాబ్దికి నంతకంటె నెక్కువైన భేదము గాన్పించుచున్నది.

ఈ మనుచరిత్రము పదునాఱవ శతాబ్దినాఁటి గ్రంథము. ఆకాలమున రాజులు శృంగారరసప్రియు లగుటచేఁ దదాశ్రితు లగు కవీశ్వరులును శృంగారరసలాలసులు కావలసివచ్చినది. శృంగారరసము లేనిస్థలములయందు సైత మేదో యొక విధముగా శృంగారరసము చొప్పింపవలసియుండెను. శృంగారరసము వర్ణింపలేనికవి కవిగాఁ డను నభిప్రాయ మతివ్యాప్త మైనట్లు గాన్పించుచున్నది. పెద్దనవలెనే యతని సమకాలీనులగు ముక్కు తిమ్మన్న ధూర్జటి వారి వెనుక సమీపకాలములో వెలసిన రామరాజభూషణుఁడు పింగళి సూరన్న యిత్యాదిమహాకవు లందఱు శృంగారరసభూయిష్ఠంబులగు గ్రంథములను రచించిరి. కావున, పెద్దన్న శృంగారరసము చిత్రించుటలోఁ దన కాలమునఁ బ్రకటిత మగు రుచిప్రమాణముల మించెనో లేక వ్యక్తివ్యత్యయముల నతిక్రమింపక మానవజాతికి నిత్యసుభగ మగు రీతినిఁ బెంపొందించెనో నిర్ణయింపవలసియున్నది.

ఇంకఁ బాత్రముల గుఱించి కొంత యోజించెదము. ప్రతిదేశమునందును గథాపాత్రము లనేకరకములుగా నుండును. గుణదోషములు కేవలము వ్యక్తిగతములే గాక జాతిలక్షణములుగాను జూపట్టును. ఈ పాత్రగుణనిర్ణయసంప్రదాయ మన్నిదేశములయందు నన్నివాఙ్మయములయందుఁ గాన్పించుచున్నది. ఆయావివరణము లన్నిటినిఁ జెప్పుట ప్రస్తుత మనవసరము.

మనదేశవాఙ్మయములో గీర్వాణవాఙ్మయ సంప్రదాయమునుబట్టి మనుష్యజాతి నాయికానాయకులే గాక దివ్యజాతిస్త్రీపురుషులు గూడఁ దఱచుగాఁ గథాపాత్రములుగాఁ బ్రవేశపెట్టఁబడుచుండురు. దివ్యజాతుల చరిత్రములు పౌరాణికప్రసిద్ధములు, దేవతలు గంధర్వులు కిన్నరులు కింపురుషులు రాక్షసులు నిత్యాదులను మన మెవ్వరము మన జీవితములోఁ జూడకపోయినను బౌరాణికసంప్రదాయ ప్రసిద్ధులు గాన వారివారికి నిర్ణీతములైన గుణదోషములను మనము ప్రామాణికముగా నొప్పుకొనవలసియున్నది. ప్రస్తుతము మన మనుచరిత్రములో నప్సరసలు గంధర్వులు నాయికానాయకులుగ నున్నారు. వారివర్తనములు మానవజాతివర్తనములలోఁ జేరఁదగినవి గావు. ప్రత్యేకముగా మానవజాతికిఁ జెందినవాఁ డొక్క ప్రవరుఁడుమాత్రమే కాఁబట్టి యప్సరోగంధర్వులవిహారవ్యవహారములు మనుష్యులమగు మన కాదర్శములు కావు.

గంధర్వులు నప్సరసలును దమజీవితప్రవృత్తులలో ముఖ్యముగఁ గాముకక్రీడాపరాయణులు. భూలోకమున భోగులవా రెట్టివారో దేవలోకములో వీర లట్టివారు. బ్రహ్మయొక్క జఘనమునుండి పుట్టినవా రై యెల్లప్పుడును నృత్తగీతాదికళాభ్యాసకులును కామక్రీడాప్రియులునై నిలింపసభలలో మేళతాళముల మెలఁగుచుండుదురు. వారిజీవితవ్యాసంగములనుగుఱించి పెద్దన్న యేయిట్లు చెప్పినాఁడు.

"చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని ... పూఁతపసిండి వంటివలపుల్ పచరించు కులంబు" కాఁబట్టి దేవలోకసామాన్య యగునంగన నాయిక యగుటచే నామె పలుకులుఁ జేఁతలు మానవజాతికి సంబంధించినవి కావు. అట్లేమాయాప్రవరుఁడగుగంధర్వప్రవరుఁడును. వీ రిద్దఱపాత్రములును మన యనుభవప్రపంచములోఁ జేరవు.

కాని దివ్యపురుషుల విహారవర్తనములను మనము చదివి మనోగతము చేసికొనుచున్నాము. కాన వారియందలిగుణదోషములు మనడెందముల భావోద్రేకము పుట్టింపకపోవునా యని యాక్షేపణ చేయవచ్చును. కాన దేవతలనైనను మనుష్యజీవితవృత్తులలో నున్నలక్షణములతోఁ జిత్రించుట చాల మేలే యగును. ఇది నిజమే కాని యట్లు చేయుటచే వారియందు దేవతాగుణములను దప్పించి మానవగుణముల నారోపించినవార మగుదుము. కావున నట్టిపాత్రపోషణము పౌరాణికసంప్రదాయమునకుఁ గేవలము విరుద్ధమై విలక్షణమైన దగును. ఇట్లు దేశకాలపాత్రములగుఱించి ముందుగాఁ బరిశీలించి నిర్ణయించుకొనినఁ గాని పెద్దనార్యుని కవితాశిల్పము గాని మఱి యేప్రాచీనకవియొక్కయుఁ బౌరాణికప్రబంధముల కవనశిల్పము గాని మనము యథార్థముగా నిరూపింపలేము. ఆకాలపుపరిస్థితులు, నానాఁటికవితాసంప్రదాయములు, నప్పటిప్రజలయొక్కయు రాజులయొక్కయు మనోవృత్తులు మున్నగునవి సాకల్యముగ గుర్తించినఁ గాని పెద్దనార్యునికవితాకన్యయొక్క యాకృతిక్రియాలక్షణములయందలి యుత్కృష్టతానికృష్టతలను నింద్యానింద్యస్థితిగతులను నిర్ణయింపన వకాశ ముండదు.

ఈయుపన్యాసమంతయు శ్రీశాస్త్రిగారికి నవసరము లేదని నాకుఁ దెలియును గాని చదువరులలోఁ గొంతమందికైనను ముఖ్యముగా గ్రంథవిమర్శకు నూతనముగాఁ గడంగుపండితకిశోరములకైన నవసరమై యుండవచ్చు

వని ప్రత్యేకముగ వ్రాసితిని. పైనసూచించిన విషయము లన్నియు శ్రీశాస్త్రిగా రెఱింగియున్నను బెద్దనార్యుని దోషములకై వెదకులాడెడు దృష్టితీవ్రతచే సమరస మైన విమర్శవిచారము చేయక దోషములను దోషారోపితముల నన్నింటిని కలగాయపులుసుగాఁ గలిపి పెద్దనార్యునితలపై రుద్దిరి.

ఇంక రెండవవిషయము:—

పాత్రోచితవాక్యములను గవియభిప్రాయములుగఁ బొరంబడుట నూతనముగా గ్రంథవిమర్శనమునకు నుద్యోగించెడు యువకుఁ డిట్టిపొరపాటు చేసినను గొంతవఱకు క్షమింపవచ్చును గాని యాంధ్రవిమర్శన ప్రపంచములో స్థిరకీర్తులయి విమర్శకాగ్రేసరబిరుదము వహించిన శ్రీశాస్త్రిగా రిట్టికించిజ్ఞతాజన్యమైన పొరపాటు గావించుట నాకుఁ జాల నాశ్చర్యకరముగా నున్నది. 'ప్రమాదో ధీమతా మపి' యను న్యాయముచే నిట్లు జరిగిన నిప్పుడైనను వారియభిప్రాయముల నుపసంహరించుకొని పెద్దనార్యుని యాత్మకు సంతుష్టి గావింతురుగాక.

ఇంతవఱకుఁ గావ్యవిమర్శన క్రమమును నిరూపించితిని. ఈతరువాత శాస్త్రిగారు చూపించిన దోషములగుఱించి క్లుప్తముగ వ్రాసెదను. ఈగ్రంథమందలి శృంగారరసవర్ణనమును గుఱించి శ్రీశాస్త్రిగారు చాలవఱకువిమర్శించిరి. వారివిమర్శనమును సాంతముగాఁ జూచినమొదల వారియభిప్రాయ మిదమిత్థమని చెప్పుట కవకాశము గలుగుట లేదు. ఒకచోట 'కచకుచాదివర్ణనము చేసినంతమాత్రమున దుష్టగ్రంథ మగునా? యందు లేని యట్లగు ననినేను బలికియుండలేదు. నవనాగరకాగ్రగణ్యులు పలికి యాంధ్రసారస్వతముపై దాడివెడలిరి." 'పెద్దన్నగ్రంథమందు నెచ్చటఁజూచినను మోహోద్రేకముపుట్టించు కుచాదివర్ణనమే కాన్పించుచున్న దనియు' "స్త్రీల కుచముల వర్ణించుటయే గాక వనాములకుఁ గూడఁ గుచములు పెట్టి వర్ణించినాఁ డనియు" నిత్యాది పరస్పరవిరుద్ధవాక్యములను బెక్కులు పలికియున్నారు.

మఱియుఁ గచకుచ సంభోగవర్ణనముల నొక్క పెద్దనార్యుఁడే చేయలేదు. సంస్కృతమహాకావ్యములలో నీవర్ణనము లమితములుగఁ గలవు. వాల్మీకి కాళిదాసు మున్నగు మహాకవులు గావించి యుండిరి. ఇంగ్లీషులో షేక్సుపియరు మున్నగుమహాకవులు నట్లే కావించియుండిరి. అందులకై యితనినిఁ బ్రత్యేకముగా నిందింపఁ బనిలేదు.—అని వేఱొకచోటఁ జెప్పిరి. ఈప్రకారము "కుడిచేతితోఁ గూడుపెట్టి యెడమచేతితో నెగురఁగొట్టినట్లు" స్వవ

చనవ్యాఘాతములతో నిండినయభిప్రాయములను బహుచమత్కారముగా వాదనసరళియందు నెఱపి పెద్దనార్యుని కావ్యమున శృంగారరసము తుచ్ఛ మనియు నీతిబాహ్య మనియుఁ దుట్టతుదకు సిద్ధాంతముఁ జేసిరి.

వీరివాదనయందు నుపపత్తులను నిర్దుష్టముగా నిర్దేశించుటయు లేదు, నిర్దిష్టము లయిన యుపపత్తులనుబట్టి స్థిరపడుఁదగిన సిద్ధాంతములను న్యాయముగా నెలకొల్పుటయు లేదు. కాని యెంతవఱకుఁ జూచినను మిథ్యావాదనయుక్తినైపుణ్యము ప్రచరించుచు బుద్ధిని వ్యామోహపఱుచునట్లు న్యాయాన్యాయములను సమ్మిశ్రమము చేయుచుఁ, జెప్పినవానినే పలుమాఱు చెప్పుచు నొకచో నిర్దోషము లని విడిచిపెట్టినవానిని మఱియొకచోట దోషములుగా నిరూపించుచు స్వక్షయన్యాయసమర్థనము గావించిరి.

కచకుచాదివర్ణనవిషయములో వీరు పెద్దనార్యుని నిందింపను లేదు, అభినందింపను లేదని పైన వారివాక్యముల సహాయముననే చూపితినిగదా! ఇంక మఱియొకవిషయమును జూడుఁడు! "జారత్వము సర్వవిధముల నుచితమే యని సాధించుటకై పెద్దనార్యుఁడు ప్రయత్నించినాఁడు. ఇది పెద్దనార్యుని పెద్దతప్పు." అని చెప్పి శాస్త్రిగారు రీక్రిందిపద్యము నుదాహరణముగఁ జూపిరి.

"సీ. వెలివెట్టిరే బాడబులు పరాశరుఁబట్టి, దాశకన్యాకేళితప్పుఁ జేసి

... ...బందాలుగారె."

ఇంతకంటె నన్యాయ మగువాద ముండునా? ఇచ్చట శ్రీశాస్త్రిగారు చేసిన తప్పు ప్రమాదవశమునఁ గావించిరో లేక కుటిలబుద్ధినిఁ గావించిరో మనము నిశ్చయింపలేముగాని శాస్త్రిగారు తమతప్పును తెలిసికొనినతరువాతనైనను బశ్చాత్తప్తు లయ్యెదరుగాక!

ఈపద్యమందలి యభిప్రాయములు పెద్దనార్యునివా? లేక వేశ్యానాయికయగువరూథినివా? కథాపాత్రముల ముఖోద్గతము లగునభిప్రాయము లన్నియుఁ గవియభిప్రాయములే యని శ్రీశాస్త్రిగారు లోకవిపరీతవాదమును గల్పించి చెప్పినచో నిఁకఁ బ్రతికవీశ్వరుఁడును దుర్మార్గుఁడు, తుంటరి, స్త్రీలంపటుఁడు, త్రాగుఁబోతు, జూదరి, యింకఁ బ్రపంచములో నున్నదుర్గుణము లన్నిఁటికి నాలవాలమై యుండవలసివచ్చును. శూద్రకుఁడు, శకారునివలెఁ ద్రాగుఁబోతును, జారశిఖామణియు నై శర్విలకునివలెఁ జోరాగ్రేసరుఁడై యుండవలెను. షేక్స్పియరు ఫాల్‌స్టాఫ్‌వలె రండలకు మిండఁడై మాక్‌బెత్తుసతివలెఁ దాను గన్న

చిన్నకూనను గూడఁ దల పగులఁగొట్టెడు క్రూరహంతకుఁ డై యుండవలెను. ఇట్టివిపరీతవాదముఁ గావించువా రిదివఱలో నెవ్వరును లేరని ఘంటాపథముగాఁ జెప్పఁగలను. వేశ్యానాయిక తనవలపులకో నేకపత్నీవ్రతుఁ డగు నాయకునాయికబ్రాహ్మణుని వేసికొనుటకుఁ జెప్పినమృషావాదమును బెద్దన్నగారియభిప్రాయ మనియే చెప్పి శ్రీశాస్త్రిగారు పెద్దన్నయందుఁ బెద్దతప్పు నారోపించిరి. ఇది పెద్దనార్యునిపెద్దతప్పు కాదు గాని శ్రీశాస్త్రిగారి విమర్శనాపాటవమునందుఁ బెద్దకళంకము.

ఇట్లు చెప్పుటచేఁ బెద్దనార్యునిశృంగారరసవర్ణన మంతయుఁ బ్రశంసనీయ మనియు నీత్యుద్బోధక మనియు నాయభిప్రాయము కాదు. ఆకవీశ్వరుని గుణదోషములను దేశకాలపాత్రములను బట్టి న్యాయపరిశీలనముఁ గావించి సప్రమాణముగ నిరూపించి దాక్షిణ్యబుద్ధినిఁ దీర్మానముఁ గావింపవలసిన దనియే నావేఁడుకోలు—

మఱియొకవిషయము:—వరూథిని విరహావస్థయందుండఁగా సూర్యాస్తమయవర్ణనమునఁ బెద్దనార్యుఁ డాయవస్థ నిట్లుత్ప్రేక్షించెను.

“చ. తరుణి ననన్యకాంత నతిదారుణపుష్పశిలీముఖవ్యథా
భరవివశాంగి... ... ...దీధితిన్.”

ఈపద్యమునందలి భావము జారత్వబోధక మని శ్రీశాస్త్రిగా రాక్షేపించిరి. ఇది న్యాయమైన యాక్షేపణయే. పెద్దనార్యుఁ డిచట నిక్కముగఁ బెద్దతప్పుఁ జేసినాఁడు. ఇది కవిహృదభిప్రాయమునే సూచించుచున్నది, గాని, పాత్రోచితవాక్యము కాదు. పెద్దనార్యుని శృంగారరస మిచటఁ బొంగిపొరలినది. శ్రీశాస్త్రిగారిచీవాట్లకుఁ బెద్దన్న యిచ్చటఁ దప్పక యర్హుఁడే. ఇట్లు దోషముల దోషములుగాను గుణముల గుణములుగాను నిర్ణయించుటయే విమర్శకునివిధి గాని గుణములను దోషములుగాను దోషములను గుణములుగాను దాఱుమాఱుచేయుట యతనిపనిగాదు.

ఈవిషయ మింతటితో దిగవిడిచి బెట్టిదము. ఇంకొకఘట్టమునకుఁబోవుదము, అదియేదన మనోరమవృత్తాంతము. ఈమెనుగుఱించి శ్రీశాస్త్రిగా రిట్లు నుడివిరి.

“మఱియు మనకవిగారికి సురతమే భోగముగాఁ గాన్పించినది గాని తక్కినవేవియు భోగములుగాఁ గన్పింపలేదు. ఇది మనోరమగాథలోఁ దేలినది.

వేణీసంహారే భీమ ఏవ నాయకః.

యం. సూర్యనారాయణమూర్తిగారు—బొల్లపాడు.

కావ్యములు దృశ్యకావ్యములు శ్రవ్యకావ్యములు నని రెండుతెఱంగుల నలరారుచున్నవి. అందు దృశ్యకావ్యములు పదివిధంబులుగ నున్నవి. నాటకము, ప్రకరణము, భాణము, డిమము, మొదలగునవి. వానిలో నీ వేణీసంహారమును నాటకముగఁ జెప్పవచ్చును ఈ వేణీసంహారమును భట్టనారాయణుఁడు రచించెను.

ప్రతినాటకమునందు నాయకుఁ డుండును. ఈనాటకమునందు నాయకుఁ డెవ్వరైనది నిర్ణయించుటకు వివాదగ్రస్తమై యున్నది. కొందఱు భీముఁడనియుఁ, గొందఱు ధర్మరాజనియుఁ జెప్పెదరు. ఈవిషయమై కొంచెము యోజించుట యవసరము. అందు మొదట వేణీసంహార మనఁగా నేమిటో యోజించుట యవసరము.

వేణ్యాః ద్రౌపదీదేవ్యాః వేణ్యాః, సంహారః సంయమనః, అని పండితులువిగ్రహముఁ జెప్పుచున్నారు. ద్రౌపదియొక్క కేశములను బంధించుట యని యర్థము. "నయతి అన్త్యం ఫల మితి నాయకః" అనిపండితు లుగ్గడించుచున్నారు. ఈనాటకమునందు వేణీసంహారమే ఫలము. ఈ వేణీసంహార మొనర్చినది భీముఁడు. ఫల మొనర్చినవాఁడే నాయకుఁడు గాని తదితరుఁడు నాయకుఁడగుటకువీలు లేదు. వేణీసంహార మొనర్చినది భీముఁడు. అతఁడే నాయకుఁడగును గాని ధర్మరాజు నాయకుఁ డెట్లగును? ధర్మరాజు నాయకుఁ డగుటకు వీలు లేదు.

ఇఁక ధర్మరాజే నాయకుఁ డనువారు, భీముఁడు నాయకుఁ డన్నచో నాటకలక్షణము కుదురదు. నాటకములో ధీరోదాత్తుఁడే నాయకుఁడుగా నుండవలెను. వీరరసముగాని శృంగారరసముగాని ప్రధానముగ నుండవలెను. ధర్మరాజు ధీరోదాత్తుఁడు. కనుక యాతనియం దుండురసము వీరము. భీముఁడు ధీరోద్ధతుఁడు. అతనియం దుండురసము రౌద్రము. కనుక భీముఁడు నాయకుఁడుగ నున్నచో నాటకలక్షణమునకు విరుద్ధము; ధర్మరాజు నాయకుఁడన్నచో నాయకలక్షణమునకు విరుద్ధముగ నుండదు—"ప్రత్యక్షనేతృచరితో బిందు వ్యక్తిపురఃసరః" అనులక్షణమునకు బారొకవిధముగా సమాధానముం జెప్పిరి. ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁడు. సచివాయత్తసిద్ధి గలవానికన్ని యంకములందుఁ బ్రవేశ మున్నను లేకపోయినను నాయకత్వమునకు భంగము

రా దనియు ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁ డని చెప్పినచో నాటక లక్షణ మంతయు సరిపోయినది, గనుక ధర్మరాజే నాయకుఁ డనినచో నెట్టివిధమైన యాటంకము లే దని కొంద ఱుగ్గడించుచున్నారు.

వారు చెప్పినట్లు సరిపోయినచో ధర్మరాజు నాయకుఁడని యొప్పుకొనవచ్చును భీముఁడు ధర్మరాజున కనుకూలముగ నున్నచో ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలవాఁ డగును. భీముఁడు మొదటినుండియు ధర్మరాజునకు వ్యతిరేకముగనే యుండెను. "అ ద్యైకం దివసం మమా పి న గురు ర్నా హం విధేయ స్తవ" యని మొదటినుండియు భీముఁడు చెప్పుచునే యుండెను. కనుక ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలవాఁ డని చెప్పుటకు వీలుపడదు. రత్నావళిలో వత్సరాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁడు. ధర్మరాజునకు భీముఁడు వ్యతిరేకముగా నున్నట్లు వత్సరాజునకు యౌగంధరాయణుఁ డెచ్చటను బ్రవర్తింపలేదు. యౌగంధరాయణుఁడు గూడ వత్సరాజునకు వ్యతిరేకముగఁ బ్రవర్తించిన వత్సరాజు సచివాయత్తసిద్ధిగలనాయకుఁ డనుటకు వీలుండునదికాదు.

లక్షణగ్రంథములు లక్ష్యగ్రంథముల ననుసరించియే వ్రాయఁబడినవి. లక్షణగ్రంథకవి యప్పటి కున్నలక్ష్యగ్రంథములలో బహుళముగా ధీరోదాత్తుఁడు నాయకుఁడుగను వీరరసము గాని శృంగారరసము గాని ప్రాధాన్యముగ నుండుటచే నిట్లే యుండవలయు నని వ్రాసినాఁడు. కాని నాటకములో ధీరోద్ధతుఁడు నాయకుఁడుగా నుండఁగూడ దని చెప్పలేదు. అథవా- చెప్పినను- ఆలక్షణగ్రంథములతరువాతి లక్ష్యగ్రంథముల కానియమము చెల్లును. కాని తత్పూర్వగ్రంథముల కానియమ మెట్లు చెల్లును. ఈ వేణీసంహారము లక్షణగ్రంథమైన దశరూపకముకంటెఁ బూర్వగ్రంథము. కాన దశరూపకమునందలి లక్షణము వేణీసంహారమునఁ జెల్లుటకు వీలు లేదు. అదియును గాక "నిరంకుశాః కవయః" అనునార్యోక్తి నిబట్టి కవులు వా రిచ్చవచ్చిన ట్లెట్లు వ్రాసినను వారి నేమియు ననుటకు వీలు లేదు. రౌద్రరసము ప్రధానము, ధీరోద్ధతుఁడు నాయకుఁడు, గనుక యిది నాటకము కా దనుటకు వీలు లేదు. కవియే మొదటఁ బ్రస్తావనలో "తదిదం కవే ర్మృగరాజలక్ష్మణో వేణీసంహారం నామ నాటకం ప్రయోక్తు ముద్యతా వయ మితి" కవియే నాటక మని చెప్పినాఁడు, గనుక నాటకము కా దనుటకు వీలు లేదు. ఎన్నివిధముల నాలోచించినను నిందులో భీముఁడే నాయకుఁ డని కొంద ఱుపపాదించుచున్నారు. నాయభిప్రాయము గూడ నంతియే-దోషము లున్నఁ బాఠకులు మన్నింతురుగాక.

ఆంధ్రభాషాస్వరూపవిచారము.

పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు—ముంగండ.

శ్లో. నత్వా గురూన్ భారతీంచ నానాభాషాస్వరూపిణీమ్
ఆన్ధ్రభాషాస్వరూపంతు సంక్షేపేణ విచార్యతే.
కశ్యేన పుల్యకుల్యేన మునిఖండనివాసినా
ఉమామహేశ్వరేణాన్ధ్రసాహిత్యపరిషన్ముదే

శ్రీభాషారమాతపస్సులచే భారత మనుసార్థకనామము నొంది యున్ని దేశములకన్న మిన్నయై వన్నెకెక్కి శ్రీమద్వేదశాస్త్రపురాణాగమాదిరూపిణియు, సకలభాషాయోషామణీమాతృకాతయు నగుసంస్కృతభాషామతల్లికకు విహారభూమియై సకలవైదికసత్కర్మఫలభూమియై తనరారు భారతభూభామామణికి భాసురమౌళిభూషణంబై యలరారుచున్న మనయాంధ్రదేశరత్నంబునఁ జిరకాలమునుండి యాంధ్రభాషాభివృద్ధికై నిరంతరముగఁ బాటుపడుచున్న యాంధ్రసాహిత్యపరిషద్యమహాశయులును తత్పరిషదధ్యక్షమహోదయులు నగు మీకుఁ దొలుత వన్దనసహస్రంబుల నర్పింపకుండ నా లేఖని ముందున కెట్లు నడచును. లోకమునఁ బ్రతిప్రాణికిని జననానన్తరమున స్వశరీరాభిమానమునకుఁ బిమ్మట స్వబంధ్వభిమానముతోపాటు స్వజాతిస్వమతస్వధనస్వస్థానస్వదేశస్వభాషాభిమానము లుదయించి యుండుట యెట్లు సహజమో యట్లే వివేకోదయానన్తరమున వానిం గాపాడుకొనుటకును వాని నభివృద్ధికిం దెచ్చుటకును యత్నించుటయును సహజమే- కాని వానిరక్షణాభివర్ధనములలో యత్నించువ్యక్తుల బుద్ధిభేదముల ననుసరించి మార్గములు మాత్రము భిన్నభిన్నములుగా నుండును- ఐనను గమ్యస్థాన మొకటియే యగుటచే విమర్శకులా భిన్నభిన్నమార్గముల నన్నిటిని విమర్శించి గుణగ్రహణలాలసు లగుటచే హంసలవలె విషతుల్యము లగుదోషములఁ బరిహరించి పయస్తుల్యము లగుగుణములను సేకరించి వానిని నేకీభవింపఁ జేసి నిష్కంటక మగుకొక ఘంటాపథము నేర్పఱిచి యందు లోకులఁ జరింపఁ జేయుదురు- దోషైకదృష్టులకు మాత్ర మవివేకగుహానిలీనత్వ మేర్పడి తుద కాగుహాయే శరణ్య మగునుగాని వివేకసూర్యప్రభాభాసిత మగుఘంటాపథము దృష్టిగోచరముకూడఁ గానేరదు. ప్రస్తుతము మనయాంధ్రదేశమునఁ గొంతకాలమునుండి నైసర్గిక మగు స్వభాషాభి

కూ నముచే నాంధ్రభాష నభివృద్ధి నొందించుటకుఁ జాలసంస్థ లేర్పడి గాఢముగ యత్నించుచుండుట యాంధ్రులకెల్లరకును విశదమే. కాని వీని కన్నిటికిని ఫలిత మింతవఱ కేమి చేకూరినది యని విమర్శించినచోఁ గొన్ని యముద్రితాంధ్రగ్రంథ ములను ముద్రించి ప్రకాశింపఁ జేయుటయు బృహదాంధ్రనిఘంటువు నొకదా నిని నిర్మింపఁ జేయుచుండుటయు నవీనకవులచే నవీనగ్రంథములఁ గొన్నిటిని రచి యింపఁజేసి ప్రకాశింపఁ జేయుటయు మున్నగు కొన్నికొన్ని గొప్పసంస్థలచేఁ జేకూర్పఁబడుచున్నవి యని చెప్పకతప్పదు. ఇయ్యది యభివర్ధనమగునా కాదా యని ముందు విమర్శింతము ఇవి యిట్లు పనిచేయుచుండ మఱికొన్ని సంస్థలు ప్రాచీనపద్ధతుల నిరసించుచుఁ బాశ్చాత్యపద్ధతుల ననుసరించిన విమర్శనము లతో మతరాజకీయధర్మములందువలె భాషయందుఁగూడ సంస్కార మవసర మని భావించి నవలలు నాటకములు మున్నగు వానిని బ్రాచీననియమముల నన్నిటి నుల్లంఘింపఁజేసి దేనిని సర్వాత్మనా ప్రాచీనలాక్షణికులు నిరసించి నిషేధించిరో యట్టిగ్రామ్యముననే రచియింపఁ జేయుచుఁ దుదకు, మొంకిపాటలు, తందానపద ములు మున్నగువానిచేఁ బత్రికలను గ్రంథములను బూరింపఁజేసి దేశమున వెదచల్లుచున్నారు. ఇట్టిస్థితిలో నిపు డాంధ్రభాషాయోషారత్నమునకు రక్ష ణముకూడ నవసరమై యున్నదని విజ్ఞులగు మీకు విశదీకరింపనవసరము లేదు. భాషకు రక్షణ మన నేమి వర్ధన మన నేమి యని తొలుత విచారింపకతప్పదు. అనాదికాలమునుండియు శిష్టలోకముచే న్స్కారీతిగనే వ్యవహరింపఁబడుచున్న శబ్దజాలము నపభ్రంశములతో సంకీర్ణము కాకుండ భాషణనిబంధనములలో దేశీ యులచేనట్లె వ్యవహరింపఁ జేయుట రక్షణమనియుఁ బ్రాచీనశిష్టప్రబంధములంబోలి సలక్షణమై సహృదయహృదయాహ్లాదకరము లగు నూత్నకల్పనలతో విరా జిల్లుచు సత్పదశోభితమై స్వతంత్రముగ విలక్షణానందజనక మగువిలాసపరం పరతో నొప్పారు భావగర్భితవిశుద్ధనూతనగ్రంథసముదాయము నుభయభాషా విద్వత్కవులచే నిర్మింపఁజేసి దేశమునఁ బ్రచారమునకుఁ దెచ్చుటయే వర్ధన మని యు నాయభిప్రాయము అముద్రితాంధ్రగ్రంథముద్రణాదికమును నిఘంటుని ర్మాణాదికమును వర్ధనాంగము లని నాయాశయము- ఏభాషయొక్కనైన నిట్టిరక్షణవర్ధనములకుఁ గడఁగునట్టి యేసంస్థయైన నాభాషాస్వరూపముం దెలి సికొని యేయేయంగముల కేయేకారణములవలన శైథిల్యము ప్రాప్తించినదో గమనించి యాశైథిల్యవారణసాధనముల నరసి యాసాధనములతో నాశైథిల్య

మును హరింపఁజేసి యాయంగముల బాగుచేసినపిమ్మట వర్ధనోపాయములచే వృద్ధినొందించుట, కర్తవ్యము కాన, వెనుక నిరూపించిన కారణములచే మన యాంధ్రభాష కట్టిరక్షణవర్ధనము లావశ్యకము లగుటచే దానిస్వరూపమును సంగ్రహముగ ముందు నిరూపించుచున్నాఁడను. భాషయన "భాష్యతఇతి భాషా" ఉచ్చరింపఁబడునది యేదియో యదియని చెప్పవలెను. ఉచ్చారణ మన, తాల్వోష్ఠాదివర్ణోత్పత్తిస్థానములయందలి వాయ్వాఘాతరూపము. అట్టి వాయ్వాఘాతవశంబున నాయాస్థానములయం దాయావర్ణము లుద్భవించును. అట్టివర్ణములును వాని సముదాయములును శబ్దము లనంబడును. అట్లుత్పన్నములగువర్ణముల యానుపూర్వీభేదములచేత శబ్దములు భిన్నభిన్నము లై యనంతములైనవి. భిన్నభిన్నానుపూర్వీకము లగువర్ణముల యుత్పత్తికిఁ గారణ మాత్మబుద్ధితోఁ గలసి మనస్సును బ్రేరణ చేయుటయే యని.

"ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనోయుంక్తే వివక్షయా మనఃకాయాగ్నిమాహన్తి సప్రేరయతి మారుతమ్, మారుత స్తూరసి చర న్మన్ద్రం జనయతి స్వరమ్, సోదీర్ణో మూర్ధ్న్యభిహతో వక్త్ర మాపద్య మారుతః వర్ణాన్ జనయతే."

ఇత్యాదిగ్రంథముచే శ్రీ పాణిన్యాచార్యులవారు చెప్పుచున్నారు అట్లు భిన్నభిన్నానుపూర్వీకవర్ణములు కలశబ్దములసముదాయమునే భాషయని వ్యవహరింపుచున్నారు. ఉచ్చారణము వర్ణములకును, అర్థమును బోధించు వర్ణసముదాయమునకును వర్ణములకు నున్నను వానిని శబ్దము లనియే వ్యవహరించుచున్నారు, కాని, భాష లని వ్యవహరించుట లేదు భాషకు శబ్దాధికరణత్వమే వ్యవహారసిద్ధము. భాష శబ్దములకన్న భిన్నము కాక పోయినను సాగరతరంగన్యాయము ననుసరించి భిన్నముగా వ్యవహరింపఁబడుచున్నది. శబ్దములు సకలవ్యవహారసాధనములుగా నేర్పడినవి. లౌకికాలౌకికభేదమున వ్యవహారము ద్వివిధము. ఏ దేశమున నేజాతీయులచే నేశబ్దజాలము స్వీయవ్యవహారసాధనముగాఁ బరిగ్రహింపఁబడినదో యాదేశభేదము నాజాతిభేదము ననుసరించి యాయాభాషలు భిన్నభిన్నము లైనవి. సాధారణముగ దేశీయజాతీయభాష లన్నియు లౌకికవ్యవహారమాత్రసాధనములు కాని యలౌకికవ్యవహారసాధనములు కా వని యార్ష సిద్ధాంతము. లౌకికాలౌకికవ్యవహారసాధనమును సకలలోకవ్యాపినియు నగుభాష యొక సంస్కృతభాషయే యని

ప్రాచీనసిద్ధాంతము. కనుకనే యిది యొకదేశభాషగాఁ గాని యొకజాతీయ భాషగాఁ గాని వ్యవహరింపఁబడుటలేదు కనుకనే సకలభాషలు నీభాషనుండియే పుట్టిన వని భాషాతత్త్వవేత్తలు సిద్ధాంతీకరించిరి దానింబట్టియే యీ భాషకు మాతృభాష యనువ్యవహార మన్వర్థ మగుచున్నది. కావుననే యలౌకికములగు శ్రౌతస్మార్తపౌరాణికాదియావత్కర్మకలాపమున నిప్పటివఱకీభాషయే యార్యులచే భారతదేశమునం దంతట నఖిలదేశీయులచేతను వ్యవహరింపఁబడుచున్నది. శేషధర్మాదిగ్రంథములలో వ్యాపాదులచే దేశభాషాకావ్యనిర్మాణపఠనశ్రవణాదులు కూడ నిషేధింపఁబడినను వానివిషయమున బాలసరస్వతీయాదులలోఁ గొన్ని సమాధానము లీయఁబడియున్నవి. కాని యీవిషయమున మతభేదముల కాస్పద మున్నను నన్నయభట్టారకాది మహాజనపరిగ్రహమున నంగీకరించినను శ్రౌతస్మార్తాద్యపూర్వజనకకర్మకాండమున నార్యులకు దేశభాషాపరిగ్రహము నాస్తికు లంగీకరింపరు. ఏదియెట్లున్నను బ్రస్తుత మగు మనయాంధ్రిభాష దేశభాషలలోఁ జేరినదియై వికృతిరూపిణి కాని ప్రకృతిరూపిణి కాదని "ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయోర్భవేద్వికృతిః" అనువచనముచే శ్రీనన్నయభట్టారకులే నిరూపించియున్నారు. సంస్కృతప్రాకృతభాషల నుండియీభాష యేర్పడినదని చెప్పిరి. ఇయ్యది "తజ్జానమాచ దేశ్యాగ్రామ్యాచేయంచతుర్విధాభవతి" అనువచనముచే సంస్కృతప్రాకృతజన్యము, సంస్కృతప్రాకృతసమము, దేశ్యము, గ్రామ్యము ననునాలుగుభేదములతో నొప్పారుచున్నది, యని వారే నిర్వచించిరి. కనుక మనయాంధ్రిభాష తజ్జాద్యవయవచతుష్టయముతో నేర్పడిన దని తేలినది. ఇందు గ్రామ్యావయవము వ్యక్తీకరణానర్హమగుటచే శేషించినయవయవము లే వ్యక్తీకరణార్హము లగుచున్నయవి. "నమ్లేచ్ఛితవై, నాపభాషితవై, మ్లేచ్ఛోహవా ఏష యదపశబ్దః" అను మహాభాష్యస్థవచనానుసార మపశబ్దోచ్చారణము పాపావహ మని సిద్ధించుచున్నది "గ్రామ్యాంహి య త్స్వపభ్రంశః" అనువచనానుసార మపభ్రంశమే గ్రామ్య మని సిద్ధించుచున్నది. కనుక నది యప్రయోజ్య మని తేలినది. ఇఁకఁ దక్కుంగల యవయవములలో సంస్కృతసమముల కెక్కుడు వాడుక కల దని యు వాని నెక్కుడు వాడనిచో నెట్టికలక్షణానందముం గోరి వికృతము ననుసరించుచుంటిమో యది చేకూర దనియు నంద ఱెఱింగినదే. శేషించినశబ్దములనైనను వానిస్వరూపముం దెలిసికొని ప్రయోగించినఁ గాని సాధుశబ్దప్రయోగజన్యాపూర్వవిశేష ముద

యింక దనియు నట్లు శబ్దస్వరూపమును బాగుగాఁ దెలిసికొని ప్రకృతిప్రత్యయవిభాగజ్ఞానముతో శాస్త్రప్రక్రియానుసరణపూర్వకముగఁ బ్రయోగించిన ప్రయోక్తకు స్వర్గరూపాపూర్వ ముదయించు ననియు, శ్రు॥ ఏకశ్శబ్దః సమ్యక్ జ్ఞాతస్సుష్ఠుప్రయుక్తశ్శాస్త్రాన్వితః స్వర్గే లోకే కామధుగ్భవతి" అనుమహాభాష్యాదిస్థ శ్రుతివలన లభించుచున్నది. దేశభాషలలోఁ గూడ నీశ్రుతి ననుసరించియే "జ్ఞాత్వా శబ్దః ప్రయుక్త అర్ష నమః" ఇత్యాదివచనములచే శ్రీనన్నయభట్టారకాదులు తెలిసికొని ప్రయోగింపఁబడినశబ్దము వైదికశబ్దతుల్యమగును. అనఁగా వైదికశబ్ద మెట్లు పుణ్యజనకమగునో యట్లే యిదియు నగు ననిరి. కనుకనే వారివ్యాకరణవ్యాఖ్యానము కూడ సార్థక మగుచున్నది శాస్త్రకారులు సాధుత్వాసాధుత్వములను నిర్ణయించుటలో శిష్టలోకవ్యవహారమునే యాధారముగాఁ గైకొనినట్లు "సిద్ధిర్లోకాద్బుధైశ్శ్యా" ఇత్యాదికముచే వెల్లడించిరి. ఈవిషయమును శ్రీపాణిన్యాచార్యులువారుకూడ "పృషోదరాదీని యథోపదిష్టమ్" ఇత్యాదిసూత్రములచే సూచించిరి. కావున భాషాస్వరూపపరిజ్ఞాన మత్యవసర మనియు నందులకు వ్యాకరణజ్ఞాన మత్యంతావశ్యక మనియు దీనివలన లభించినది. అది లేనపుడు నియమము చెడి యిప్పటివలె గ్రామ్యకావ్యనిర్మాణమే చేకూరి భాషాస్వరూపవినాశనమే తటస్థించు నని "అనియమా ద్గ్రామ్యం హి" అను సూత్రముచేఁ జెప్పిరి. కనుక నాంధ్రభాషాస్వరూపముం దెలిసికొనుటలో తజ్జ్యసమదేశ్యవిభాగజ్ఞానముతో నాయాశబ్దములస్వరూపజ్ఞాన మవసరము. ఇందుఁ దజ్జ దేశ్యముల నాంధ్రవ్యాకరణకోశప్రబన్ధాములవలనఁ దెలిసికొనినను దత్సమములఁ దెలిసికొనుట కాసంస్కృతప్రాకృతభాషాజ్ఞాన మత్యవసరము. ఇయ్యవియే యాంధ్రవ్యాకరణజ్ఞానముతో నాంధ్రవిభక్తులఁ బ్రాతిపదికలకుఁ జేర్చి స్వతంత్రముగఁ బ్రయోగింప ననువగు శబ్దములు. తజ్జదేశ్యములు ప్రాచీనప్రయోగపరతంత్రములు. అందునను సంస్కృతసమములకే ప్రయోగప్రాచుర్యము నానందజనకత్వమును గలుగుచున్నవి యని వెనుకఁ జెప్పియుంటిని. కేవలతజ్జములతోఁగాని కేవలదేశ్యములతోఁగాని తజ్జదేశ్యములతోనే గాని కూర్పఁబడిన వాక్య మెట్టియానందము నుదయింపఁజేయునో తత్సమములతోఁ గూడిన దెట్టియానందము నుదయింపఁజేయునో విజ్ఞులకుఁ దేటతెల్లమే. చూడుఁడు- "మందారమకరంద మాధుర్యమునఁ దేలుఁ మధుపంబు వోవునే మదనములకు" ఇత్యాదివాక్యములలోఁ దత్సమము లెన్ని

కలవో యితరము లెన్నికలవో గమనింపుఁడు. తత్సమములతోఁ గూడియున్న వాక్యము మణిస్థగితహేమభూషణతుల్యమై తనరారు నని నాయాశయము. సంస్కృతప్రాకృతములలోఁ గూడ సంస్కృతమునం దెట్టి రామణీయకము కలదో ప్రాకృతమునం దెట్టి రామణీయకము కలదో విజ్ఞులకు వేద్యమే. ఇంతయేల ప్రాచీనప్రబంధకారులను గాని నవీనులలోఁ గొందఱను గాని మన మత్యధికముగ గౌరవించుటలోఁ గేవలాంధ్రభాషాపరిశ్రమమే కారణ మగుచున్నదో లేక సంస్కృతభాషా పరిశ్రమాధిక్యముతోఁ గూడిన యాన్ధ్రభాషాపరిశ్రమమే కారణ మగుచున్నదో గమనింపుఁడు. భాషయందలి స్వతంత్రశక్తివిశేషముకదా గౌరవహేతు వగును అట్టిస్వతంత్రశక్తి ప్రకృతిభాషా పరిశ్రమము లేనిదే దానివికృతిభాషయం దెట్లు కలుగును. సంబంధాతిశయము కలసంస్కృతభాషయందలి ప్రాతిపదికస్వరూపపరిజ్ఞానము లేని వ్యక్తికిఁ దత్సమప్రయోగమున స్వాతంత్ర్య మెట్లు చేకూరును. అట్లే తద్భవజ్ఞాన మెట్లు సిద్ధించును. ఈవిషయమును బ్రాచీను లగు నథర్వణాచార్యులు నన్నయభట్టారకులు మున్నగు విద్వద్వతంసుల సంస్కృతభాషామయాంధ్రవ్యాకరణాది గ్రంథరచనలవలననే మనము సులభముగా గ్రహింపఁగలుగుదుము. అట్లే వారివ్యాకరణములలో సంజ్ఞలఁ గొన్నిటిని జూచినను మొత్తముమీఁద సంస్కృతవ్యాకరణమునే వా రనుకరించుట యుఁ బలుచోట్ల దానినే యనుసరించుట యుఁ గానవచ్చుచున్నయవి. సంస్కృతవ్యాకరణజ్ఞానహీనుఁ డెట్లు వారివ్యాకరణములను విశుద్ధముగ గ్రహింపఁగలుగునో యోజింపుఁడు. కావున దీనివలనఁ గూడ నాంధ్రభాషకు సంస్కృతభాషాసంబంధ మత్యధికముగాఁ గల దని ధ్రువపడుచున్నది. విస్తరింపనేల. సంస్కృతభాషాజ్ఞానము లేని యాంధ్రవిద్వన్మాని విలుప్తరేఫకాన్ధ్రశబ్దవాచ్యుఁ డనవచ్చును. కనుక మనకుఁ బ్రకృతివికృతు లగు సంస్కృతాన్ధ్రోభయభాషలలోను బరిశ్రమ మత్యవసర మని ఫలించినది. ఇపుడు రెండుభాషలలోఁ బరిశ్రమచేయుట యధికాయాసమును జనింపఁజేయు నా. అట్టి యాయాసము కలుగు ననియేకదా యాధునికులు తేలికగా నుండు ననునాశయముతో నాన్ధ్రభాషనే స్వీకరించి సంస్కృతభాషను వీడిరి, యని కొందఱు ప్రశ్నింతు రని మే మెఱుంగుదుము. ఈయలసతయే మనయాంధ్రభాష నిట్టి దశకుఁ గొనివచ్చినదనునదియే సమాధానము. కారణ మట్టివారి కాంధ్రభాషాస్వరూపపరిజ్ఞానమే లే దనవచ్చును. మనయాన్ధ్రభాషాయోషామణికి సంస్కృ

తసమ ముత్తమాంగము ప్రాకృతసమము కంఠము. దేశ్య ముదరము. సంస్కృతప్రాకృతభవములు రెండును రెండుపాదములుగా నున్నయవి. ఏనాఁడు సంస్కృతమును వీడిరో యానాఁడే యాపెయుత్తమాంగమును వీడియుండెను. తక్కుంగల యవయవములను మనగ్రామ్యకవులు వీడఁజేసిరి. కనుక నుభయభాషాపరిశ్రమమున కలఁతు లగువారు సంస్కృతభాషాపరిశ్రమముం జేయుటయే లాఘవము, కాని, సంస్కృతభాషను వీడి యాంధ్రభాషను స్వీకరించుటలో నాపెయుత్తమాంగశిథిలీకరణమునకే కారకు లగుదురు. ఏభాషయందైన నేశబ్దమునకైన శక్తిని దెలిసికొనుటలోఁ బ్రధానసాధనము వ్యాకరణ మనియుఁ దరువాతఁ గోశాదు లనియు "శక్తిగ్రహం వ్యాకరణోపమానకోశాప్తవాక్యాద్వ్యవహారతశ్చ! వాక్యస్య శేషాద్వివృతే ర్వదన్తి సాన్నిధ్యత స్సిద్ధపదస్య వృద్ధాః" అనువచనముచేఁ బెద్దలు చెప్పుచున్నారు. ఇట్టిస్థితిలో నాసంస్కృతభాషాజ్ఞానమున కాశబ్దస్వరూపజ్ఞానము నందుల కావ్యాకరణజ్ఞానము నవసరము లగును. కనుక నుభయభాషావ్యాకరణజ్ఞానముచే నుభయభాషాశబ్దస్వరూపములం దెలిసికొనినఁ గాని వెనుకఁ జెప్పిన రక్షణవర్ధనము లెన్నఁటికిని గలుగనేరవు. ఆంధ్రభాషాభిమాని యగు ప్రతివ్యక్తియు బాగుగ విమర్శించుకొనినచో సకలలోకైకపూజ్య యై విశ్వవ్యాపినియై సకలభాషలకును జనని యై సర్వాంగసుందరి యై సకలలౌకికాలౌకికవ్యవహారసాధిక యై కల్పవల్లివలె సకలాభీష్టార్థముల నొసంగుచు విలసిల్లు స్వప్రకృతిభాష యగుసంస్కృతభాషను ఏడి యందలి రామణీయకమున కానందించి తృప్తిఁ జెందక దానికిని మఱియొకదానికిని వికృతిగా నున్న స్వదేశభాష నాదరించుటలో ముఖ్యకారణము తనకు శైశవము మొదలు లౌకికవ్యవహారమున కనుక్షణము నతివిస్తృతకాలమునఁ దనకు నిరంతరముగ నుపకరించుచుండుటచే నత్యధికోపకార్యోపకారకభావసంబంధవిశేషమున దానియందు జనించిన మమతావిశేషమూలకప్రేమవిశేషమే యని తేటతెల్లముకదా.

సంస్కృతభాష యిప్పటివఱకుఁ బ్రతినిత్యమును శ్రౌతస్మార్తపౌరాణికాదికర్మాచరణకాలమున ఆస్తికుఁడగువాని నాశ్రయించియే యున్నది. తనకుఁ గలయాస్తికత్వము ననుసరించి యాకాలమునందు న్యూనాధికభావము లేర్పడుచున్నవి. నాస్తికుఁ డగువానికి లేశమైనను లేకపోవచ్చును. సంస్కృతభాషాపండితులకు విశేషకాల ముండవచ్చును. ఇదిగాక సంస్కృతభాషాదరణము

కాలవశంబునఁ గ్రమక్రమముగఁ దగ్గుటయు వికృతభాషాదరణము హెచ్చుటయు నన్నయాదులకాలమునకుఁ బూర్వమే కలిగినదనియు నందులకుఁ గారణము రసలోలుపత్వమే యనియు నన్నయభట్టారకుని "స్వస్థానవేషభాషాభిమతాః" ఇత్యాది వాక్యముచే లభించుచున్నయది. కావున, "స్వదేశభాషయం దాదరము కలుగుటకు దానియం దొక విలక్షణానందాతిశయజనకతాశక్తి కలదని చెప్పవలసియున్నదికదా. అట్టివిలక్షణానందాతిశయము ననుభవింపఁగోరిన వ్యక్తి యట్టిపరిశ్రమమున కోర్వనిచో నది యెట్లు చేకూరునో గమనింపుఁడు. కనుక విలక్షణరసాస్వాదలోలుపు లగువారు ప్రాచీనులవలె వారిసంప్రదాయముల ననుసరించి యుభయభాషాపరిశ్రమ చేయకతప్పదు. ఇపుడు విశ్వవిద్యాలయములవా రుభయభాషాప్రవీణుల నత్యధికసంఖ్యాకులఁ దయారుచేయించుచుండ నీయకాండతాండవ మేల యందురేమో, వాస్తవమే. వా రట్లు తయారుచేయుచున్నారు. కాని యాప్రవీణులప్రావీణ్యము ననంతరమునఁ బరిశీలించినచో నెట్టిఫలితము చేకూరుచున్నదో విజ్ఞులకు విన్నవింపనక్కఱలేదు. విద్యావిధానమునందలి లోపముననో యధ్యయనాధ్యాపనములయందలి లోపముననో పరీక్షాపద్ధతులయందలి లోపముననో నమున్దిష్టఫలితము మాత్రము చేకూరుటలే దని చెప్పసాహసించినందులకు క్షమింపుఁడు. ఈయంశమున నా యాశయములను వ్యాసాంతరమున వెల్లడింతును. ప్రాచ్యసంప్రదాయపరిత్యాగమే ముఖ్యకారణ మని మాత్రము విన్నవించుచున్నాఁడను. ఇట్టిస్థితిలో నధునాతనులలోఁ జాలమంది విద్వాంసులు సంస్కృతభాషాపరిశ్రమను వీడి యత్యలసులై పాశ్చాత్యవాసనావిశేషంబున నాభాషను మృతభాషనుగాఁ బేర్కొనుచు నాంధ్ర భాషయం దైనఁ బ్రాచ్యప్రబంధములఁ బ్రాచ్యసంప్రదాయములోఁ జదువక శక్తిగ్రాహకవ్యాకరణాదులవీడి విలాసమాత్రముగా నేనవలలనో నాటకములనో చూచుచు శబ్దస్వరూపజ్ఞానశూన్యులై తమచే విలాసముగఁ జూడఁబడినవానిలోని శబ్దముల ననుకరించుచు నర్థవ్యత్యాసముం గానక స్వాభీష్టార్థబోధకము లనుభ్రాన్తితో నర్థాంతరములయందు స్వైరముగఁ బ్రాచ్యనియమముల నన్నిటి నుల్లంఘించి ప్రయోగించుచు నాంధ్రభాషాతత్త్వవేత్తల మని విఱ్ఱవీఁగుచుండుట కడుంగడు శోచనీయము. పూర్వము "నాటకాన్తం కవిత్వమ్" అని యుండ నిపుడు "నాటకాది కవిత్వమ్" అని గ్రహించుచున్నారు. ఇఁక నేను త్రికందిలకించిన నేగ్రంథమునవలోకించిన నాధునికభాషాతత్త్వవిమర్శకమ్మన్యుల

విమర్శపరంపర కంత మగపడుట లేదు. ఇయ్యవి సాధారణముగాఁ బాశ్చాత్య విమర్శనానుకారులై ప్రాచీనసత్కారమునకు మాత్రమే తోడుపడుచు భాషాస్వరూపవినాశనమునకే సంపూర్ణముగఁ బని చేయుచున్నయవి. ఇందులకుఁ దోడుగా వీరికన్నఘను లగునత్యలసవిలాసివిద్వద్వతంసు లన్నిటను బాశ్చాత్య తాదాత్మ్యమునే యభిలషించుచు స్వప్నమునందైన గ్రాంథికభాషావాసన లేక స్వదోషాచ్ఛాదనమునకై భాషాసంస్కారమున కుపక్రమించి తుదకు వెంకిపాటలు తందానపదములు మున్నగువానిచే భావకవిత్వ మనుపేరితోను గ్రామ్యకవిత్వ మనుపేరితోను గ్రంథములను బత్రికలలో వ్యాసములను బూరించి దేశీయులఁగూడ గ్రామ్యరతులఁ గావించుచున్నారు. ఏగ్రామ్యను సకలభాషావాగనుశాసకులును నిషేధించి వాగనుశాసనముం జేసిరో యట్టిగ్రామ్యమునే తాముపరిగ్రహించి దేశీయు లందఱిచేఁ బరిగ్రహింపఁజేయఁ జూచుచున్నారో యట్టియత్యలసు లనుచుచ్ఛృంఖలుల కనంతనమోవాకముల నర్పించు టయే యీకాలము ననుసరించి మాదృశులకుఁ గర్తవ్యము కాని వేఱొండు లేదు. అట్టివా రట్టిపాటలతోడను బదములతోడనే యానందింతురుగాక. మా యీవ్యాసము వారికై యుద్దేశింపఁబడ లేదు. కాని పాశ్చాత్యవాసనావిశేషము స్వజాతిమతధర్మముల నెట్టిదశకుఁ గొనివచ్చినదో యట్లే స్వభాషను గూడఁ దీనికొనివచ్చుచున్నందులకు శోకింపని కోవిదుఁ డుండఁడు గావున నౌదాసీన్యమునకు మాత్ర మిపుడు సమయము కాదని కోవిదులకు విన్నవించుచుంటిని. ఇపుడు దేశమున నాంధ్రకవిపుంగవులకుఁ గొఱఁత లేదు. వారి యభినవబహుగ్రంథనిర్మాణమున కంతకన్నఁ గొఱఁత లేదు. కాని యొకగ్రంథమైనఁ బ్రాచీనకవిగ్రంథములఁ బోలియున్నది మాత్రము సాధారణముగ మృగ్య మగుచున్నది. ఇందులకు ముఖ్యకారణములు ప్రాచీనసంప్రదాయపూర్వకముగఁ బ్రకృతిభాషాపరిశ్రమము పూర్ణానుస్వార మగుటయు స్వదేశభాషాపరిశ్రమ మంతకన్న వికృతి నొందుటయు ననియే నాయాశయము. దీనిచే దేశమున నిపుడు ప్రాచ్యానుకారు లగునుభయభాషాపండితు లసలే లేరని నాయాశయమునుగా గ్రహింపకుఁడు. అట్టివృద్ధులు కొలఁదిగా నుండిరి కనుకనే దీప మున్నపుడే గృహమును సరుదుకొనవలె నన్న ట్లిపుడు కర్తవ్యప్రవృత్తిబోధనములు సఫలము లగును. చేయి గాలినపిమ్మట నాకులం బట్టిన నేమిలాభము. కావున మనయా న్ధ్రభాషను రక్షణవర్ధనములతోఁ బూర్వస్థితికిం దేఁదలఁచి పాటుపడుచున్నవారి

మద్యమహాశయులు ప్రాచీనసంప్రదాయానుసార ముభయభాషావ్యాకరణములతో నుభయభాషాకోశలక్షణగ్రంథాదులతో నుభయభాషాప్రాచీనప్రబన్ధముల నధ్యాపింపఁ జేసి కవితాపరికరములను సమగ్రముగ నార్జింపఁజేసి శ్రీభగవద్భక్తిస్వధర్మనిరతులు కలవారినిఁగా నూతనవిద్యార్థులం దయారుచేయించి లబ్ధవాణీప్రసాదు లగునట్టి యట్టియుభయభాషాకోవిదులద్వారముగ నూతనగ్రంథనిర్మాణాదులఁ జేయించినఁగాని మనయాన్ధ్రభాష యభివృద్ధినొంద సేరదనియు రక్షింపఁబడ దనియు నానిశ్చితాభిప్రాయము.

గ్రంథస్వీకారము.

(1.) వేదకాలపు స్త్రీలు:—కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠాధ్యక్షులు బ్ర॥ జటావల్లభుల పురుషోత్తము బి. ఏ. గారు రచించినది. నామమాత్రముచేతనే గ్రంథమునందలి విషయము స్త్రీలు వేదకాలమునం దెట్లుండిరో దానిం దెలుపుటయే దీనియుద్దేశమని తోఁపకమానదు. సందర్భానుసారముగ వేదఋక్కులను దెనుఁగు తాత్పర్యముతో నందం దిచ్చియున్నారు. చతుర్దశాధ్యాయములోని సారాంశములను జదివితిమా హేతుపూర్వకముగ నిందుఁ బ్రతిపాదింపబడిన సిద్ధాంతముల సంగ్రహము తెలియఁగలదు. సారాంశములు 89 క్రిందను విభజించి చూపినారు. వానిం దిలకింప నేమో కొన్ని తప్ప నిప్పటికిని సంప్రదాయముగల కుటుంబములలోనున్న స్త్రీలు సలుపుచున్న సదాచారములే కలవు. స్త్రీలయెడల సజ్జను లిప్పుడును గమనించుచున్న విధ్యుక్తధర్మములు, గౌరవము, నభిమానము తేటతెల్లముగా నగపడుచున్నది.

10, వివాహ మగుచుండఁగనే పిల్ల నత్తవారింటికి బంపెడువారు. 20, సహగమనముకూడ నుండెను. అను నంశము లిప్పటికాలమునఁ గ్రొత్తగాఁ గాన్పించును. తక్కినవిఁ గ్రొత్తగా నుండవని మేము తలంతుము. 81, సూత్రము "సంతతి లేనివితంతువు మఱఁదివలన సంతానముఁబడయుట యుండెను." అనునది మోఘ్ర దేశములో నిపుడును గల దందురు. కులస్త్రీలకుఁ బనికివచ్చు ననేకమార్గము లిందు వేదకాలమునాఁటివి చాలఁ జూపఁబడినవి.

అక్కడక్కడి కొన్నివాక్యములు మచ్చుచూడఁదగును. "భర్తకంటె నితరుఁడగు పురుషునితో సంచరించుట మహాపాప మనియు నవివాహిత యగు స్త్రీకి పురుషసంయోగము నిషిద్ధమనియు పైవాక్యములవలన తెలియుచున్నది. పాతివ్రత్యమును కాపాడుకొనుట కాత్మహత్య యొక్కొక్కప్పుడు సాధన మని కూడ నిందువలన తెలియుచున్నది. అట్లైన నావిధముగ నాత్మహత్య చేసికొనిన స్త్రీకి పాపము వచ్చునని యిట నేల చెప్పఁబడినదనగా యింద్రియనిగ్రహము లేకుండుటయే యిచటి పాపహేతువుగాని యాత్మహత్యమాత్రము పాపహేతువు కాదని చెప్ప వలసియున్నది. ఇంద్రియనిగ్రహము లేక పశువాంఛకు లోనైన స్త్రీకంటె నింద్రియనిగ్రహము లేనపు డాత్మహత్య గావించిన స్త్రీ చాల మేలు" పుట 137.

"ఇంటిలో గృహపత్నినై యున్నపుడే యామెకు బాధ్యత మెండు.

ఇంటి కాడుపడుచుగ నుండినపుడుగాని బాలికగ నుండినపుడుగాని యామెకు బాధ్యత లేదు. గృహయజమానియొక్క కూతురు గోవులకు పాలు పితుకుట యను కృత్యమును నెరవేర్చుచుండెనని చెప్పుటకు కొంత యాధారమున్నది. ఎట్లన దుహితయను పదము "దుహి" ధాతువునుండి వచ్చుచున్నది. పితుకుట యని దీనియర్థము. కావున దుహిత (కూతురు) అనగా పాలు పితుకునదియని తెలుచున్నది. ఈగ్రంథముయొక్క ప్రథమాధ్యాయములో దుహిత యనగా దూరమందు సంబంధము చేయదగినదను నర్థము తెలుపఁబడినది. ఆయర్థమును పాలుపితుకునది యనునర్థమును గూడ నీశబ్దమునకు చెప్పుటకు వీలున్నది." పుట 66. దీని వెల రు ౧—10—0 లు. క్రౌనుసైజు 190 పుటలు.

అనుబంధముగాఁ జివర, రు. 12000 లకు డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు, అను బ్రి॥ వల్లూరి సూర్యనారాయణరావుగారు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమునకు వ్రాసియిచ్చిన దాని ప్రతి గలదు.

(2.) A descriptive catalogue of the Telugu Manuscripts in the Tanjore Maharaja Serfoji's Saraswati Mahal Library. తెనుఁగు వ్రాఁతపుస్తకముల పట్టిక-తంజావూరుకోటలోనున్న బహుభాషాగ్రంథములలోని యాంధ్రగ్రంథముల పట్టిక. దీనికై యాంధ్రు లనేకు లనేక యత్నములు పుష్పహస్తములతోఁ జేసిరి. కాని నెఱవేఱలేదు. మాటలతో, నుపన్యాసములతో సాధ్యపడునది కా దని తెల్పుటకై ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు విశేషవ్యయమునకు శ్రమకునోర్చి యిన్నాళ్లకుదీనిని వెలువరించియాంధ్రులకోరికం దీర్చిరి.

తంజావూరు లైబ్రరిలో తెనుఁగుగ్రంథములు విశేషముగ లేవు. 816 మాత్రమే. వెనుకఁ గొందఱు వెళ్లి చూచినపుడు వ్రాఁతపట్టికలో 700 చిల్లర గ్రంథములు కనఁబడినవి. ఒక్కొక్క సంపుటములోఁ బేరు లేకుండ నున్నవియు, నాంధ్రలిపిలోనుండియు నితరభాషలలోఁ జేరినవియు, నాంధ్రగ్రంథము లయ్యు నితరలిపిలో నున్నవియుఁ గొన్ని యిటీవల దొరికినవి. ఇందు దాక్షిణాత్యులు వ్రాసిన యక్షగానములు మెండు. ఒక్కగ్రంథమునకే యనేకప్రతులు గలవు. అట్టివిచేర్చినచో 816 అయినవి. ఈపుస్తకభాండాగారమునుండియే కం. వీరేశలింగముపంతులుగారు దశకుమారచరిత్రము, ఉత్తరహరివంశము వ్రాయించి తెప్పించి ప్రకటించిరి. శ్రీ పోలవరము జమీందారుగారు హంసవిలాసము, కేయూరబాహుచరిత్రము, బహులాశ్వచరిత్రము, మున్నగు వానిని బ్రకటించిరి. బ్రి॥ మానవల్లిరామకృష్ణకవిగారు కుమారసంభవము నిందుండియె తెప్పించి

ప్రకటించిరి. కూఁకు వీరిచ్చిన సాంబోపాఖ్యానము ప్రతియు నిందుండి గ్రహింపఁబడినదే. ప్రతి మాకుఁ బూర్ణముగా లభించినది గాని తంజావూరిలో నిపుడు మాతృక యేకారణముననో యసమగ్రముగా నున్నది. ఇంకను నముద్రితములగు జక్కరాజు వేంకటకవి కామందకనీతిశాస్త్రము, సింగనామాత్యుని భాగవతద్విపద, తిమ్మయ మహాభారతము, ఆదిపర్వము, ఉద్యోగము, భీష్మపర్వము, ద్రోణపర్వము, మఱియు నితరకవులద్విపదకావ్యములు చాలఁగలవు. తిమ్మయ విరాటపర్వమొక్కటియె యచ్చుపడినది. వరదరాజకవి రామాయణ ద్విపద ప్రశస్తమైనది కలదు, ప్రబంధసారశిరోమణి, ప్రబంధరత్నాకరము మున్నగునవి గలవు. తంజావూరు ప్రభువులు ఎకోజీ, శహజీ, శివాజీమహారాజులు రచించిన గ్రంథములు చాలఁగలవు.

దీనినిగూడ సంస్కృతగ్రంథపట్టిక సిద్ధముచేయించిన విద్యాసాగర ప్రొఫెసరు పి. పి శాస్త్రిగారే వ్రాయించిరి. ఇందు, అకారాదిగా గ్రంథముల, కవుల, వ్రాయసకాండ్ర పట్టిక లీయఁబడినవి. కొన్నికొన్ని గ్రంథము లెంతకాలము క్రిందట వ్రాయఁబడినవో తెల్పఁబడినవి. గ్రంథము, తుల, అర్ధ, పత్రములసంఖ్య, పుటలోనిపంక్తులు, గ్రంథపరిమాణము, తెల్పియున్నారు. గ్రంథాలయ మెంతకాలముక్రిందట నెవరిచేఁ బ్రారంభింపఁబడినది, యెట్లు వృద్ధియైనది మొదలగు విషయములతో విపులాంగ్లపీఠికగలదు. నలచరిత్ర ద్విపద, రామాయణ పద్యకావ్యమును, రఘునాథరాయలు రచించినవి యీప్రాంతములలో నున్నవి. అక్కడఁబుట్టి యిక్కడఁ బ్రచారములో నున్న యవి గ్రంథాలయపట్టికలో లేకుండుట వింతగానున్నది. ఈమహోపకారకగ్రంథము వెల రు. 2-లు వాల్తేరులో నాంధ్రవిశ్వకళాపరిషత్తులో దొరకును.

(౩.) కవిత్వతత్త్వవిచారము :—ఇదియును నాంధ్రవిశ్వకళాపరిషత్తు వారిచేఁ బ్రకటింపఁబడినదియే. మ॥ కట్టమంచి రామలింగరెడ్డి ఎం. ఏ. గారు రచియించినది.

“ఈకవిత్వతత్త్వవిచార మాంధ్రలోకమునకుఁ జిరపరిచితము గాని క్రొత్తది కాదు. ఆంగ్లవాఙ్మయకోవిదులును సుప్రసిద్ధులునగు శ్రీయుత కట్టమంచి రామలింగరెడ్డిగారి యాంధ్రసాహిత్యసారజ్ఞతకు ఫలముగా, క్రీ. 1899 లో వికసించి ప్రకాశించిన యీకళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్న విమర్శనమందలి విషయ మింతకుమున్నే భాషాభిమానులు చక్కఁగా నెఱిఁగియున్నను శ్రీరెడ్డిగా రుపాధ్యక్షులుగా నున్న తఱి దీని నాంధ్రవిశ్వకళాపరిషత్తునకు సమర్పించి

యుండుటచే... ... ...వ్రాయువలసివచ్చినదిగాని నిజముగా నిర్ది సిద్ధకథనమే” అని పీఠికలో బ్ర॥ శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు లిఖయించినదానినే మేమును లిఖించుచున్నాము. వెనుకటిదానికిది రెండవకూర్పు. వెల రు 1-

(4) శ్రీలక్ష్మీశారదాసుభాషితము:- రచయిత్రులు, శ్రీమతులు లక్ష్మీశారదలు. లక్ష్మీశారదానిలయము. నూజవీడు- శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మగారును శ్రీమతి జొన్నలగడ్డ శారదాంబగారును రచియించినది.

లక్ష్మీశారదలు చెఱియొక్కొక్క పద్యముతోను, లోకములోఁగల నీతులను సుభాషితములక్రిందఁ వివరించిరి. ఇందన్నియుఁ గ్రొత్తవి గావు, అన్నియుఁ బ్రాఁతవియుఁ గావు. కొన్ని పూర్వకవులు గ్రంథములలో వాడినయవియే. కొన్నిశ్లోకములకుఁ దెనుఁగుపద్యములు చేసిరి. ఇక్కాలపు కరితలలో నిట్టికవిత్వమునలవఱచుకొన్నవారు చాలఁ గొఱఁతగనున్నారు. వీరికవనము సంస్కృతాంధ్రపదతుల్యత రాణించుచున్నది. మచ్చు-

ఉ. బంధురధీరతాశిఖరివల్లభుఁజూచుట కోర్వలేక, గ
ర్వాంధులు నిందసేసిన, తిరంబగునాతనివన్నెతగ్గునే
గంధగజేంద్రమేగ శునకంబులు పెక్కు మొఱింగినంతఁ, ద
ద్గంధగజప్రభావమునఁ గల్గునె లోప మొకింత శారదా. 58

శా. న్యాయంబొప్పఁ జరించుధీవరుల కన్యాయాపకృత్యంబులన్
జేయంగానమకట్టునట్టిజనుఁ డాసీతల్ తనేబొందుఁజూ
ఆయింద్రుల్ బుజామార్గవర్తిఁ గని యన్యాయంబుగా బాధలన్
జేయంబూనినదానవుల్ మడియరే శ్రీలక్ష్మి! కాంతామణీ. 127

చ. అవసర మెంచి మెల్లపుడు నల్లనఁ జల్పెడు స్వార్థకృత్యముల్
భువి పరసేవకానె? నిజభుక్తికిగాక పరార్థమెట్లగున్;
నవినయభక్తిఁజూపుచుఁ బ్రసాదముకై గుడిపంచఁజేరు భూ
దివిజులనైన భక్తులనఁ దీరునె ధీరవిచారశారదా. 134

ఇప్పద్యములో “నవినయభక్తిఁజూపుచుఁ బ్రసాదముకై గుడిపంచఁజేరువారు” భక్తు లేలకారో తెలియదు. మఱి యెట్టివారు భక్తులో? ఇది వీరిక్రొత్త కల్పన కావచ్చును.

దీనివెల రు. 0-8-0 నూజవీడులో దొరకును.

అహదనకరశాసనము.

కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ., కాకినాడ.

ప్రాచీనాంధ్రశాసనములలో నీశాసన మొక్కటియే పండితులకు దురవగాహమై యున్నది. ఈశాసనమున కర్థమును వ్రాయుటకు మొదటఁ గృషిసల్పినవారు కీర్తిశేషులైన శ్రీ కొ. లక్ష్మణరావుగారు. వారు కృతకృత్యు లగుటకు మునుపె, యకాలమృత్యువు వాతను బడిరి. తరువాతను బసవపురాణ, క్రీడాభిరామాది గ్రంథసంపాదకులగు బ్రా॥ ప్రభాకరశాస్త్రులవారు విశేషశ్రమ కోర్చి శాసనపాఠమును జదివి, ప్రతిపదార్థతాత్పర్యవివరణాదులతో భారతిలో నీశాసనమును బ్రకటించిరి. వారిచ్చినపాఠము సరియైనది కాదని శ్రీసోమశేఖరశర్మగారును, శ్రీ వేంకటరమణయ్యగారును భారతిలోనె విమర్శనములు గావించి, వారి తప్పొప్పుల నాంధ్రపండితలోకమున కెఱింగించియుండిరి. ఆంధ్రదేశములోఁ బ్రాచీనశాసనములను జదువువారిలో, శ్రీ జయంతి రామయ్య పంతులుగారును, శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారును, నగ్రగణ్యులు. వారల తరువాత నాకుఁ దెలిసినంతవఱకు శర్మగారొక్కరె యావిధానమున నేర్పరులు. శర్మగారిచ్చినపాఠమె యెక్కువ సమంజసముగ నున్నదని నామనవి. ప్రభాకరశాస్త్రులవారు శాసనమును బ్రకటించినతర్వాత, నద్దానిలో వారిచ్చిన పాఠభేదము లటుండనిచ్చి, ప్రతిపదార్థవివరణముతో సహిత మేకీభవింపనికారణము లుండుటచే, నీశాసనమును మఱలఁ బ్రకటించుచున్నాఁడను. కీర్తిశేషులైన లక్ష్మణరావుగారీశాసనమును, ఆంధ్రపరిషత్పత్రికలోఁ బ్రకటింప నిచ్చగలవారై, వారియభీష్టము నెఱవేర్చుకొనలేక పోయిరి. ఇప్పుడు నాపరిశోధన ఫలితమును దత్పత్రికలోఁ బ్రకటించుచున్నాఁడను. శ్రీలక్ష్మణరావుగారె సజీవులై యుండినచో, నీశాసనమునకు సరియైన పాఠమును దీర్చి, ప్రతిపదార్థమును సహేతుకముగాఁ బ్రకటించియుందురు. ఆంధ్రలోక మాభాగ్యమును నోఁచుకొనలేదు.

ఇందు వ్రాసిన ప్రతిపదార్థవివరణములు సరియయిన యాధారములతో నిరూపించియున్నాఁడను. ప్రభాకరశాస్త్రులవారు పడినశ్రమ వ్యర్థమని కాని వారిచ్చినయర్థము తప్పని కాని, నేను జెప్పను. ప్రమాదము పురుషలక్షణము, ప్రాజ్ఞులున్నారుగదా. ఈశాసన మింకను బరిశోధింపవలసియున్నది.

శాసనము—ఆంధ్రభాగము.

మూలము.

మూఁడవరేకు—మొదటిప్రక్క.

17 స్వస్త ప్రిధివికల్లవపట్టణబున ఊరి

18 వారు కరిగళ్ళవడవరికి ఊరిస్వాముల్ ఇచ్చినస్తితి రెణ్డువాఁడలపట్టనావురకు

19 అరియుడగు తెత్తెయుసిద్ధాయంబుదణ్డువపరాధంబునుసర్వ్వబాదవరి

20 యూరువు ఊరుదాయసెసి ఇచ్చి దినికి వక్రంబుశెను వచ్చినవారు గళరెని ఊరిస్తితి

21 దప్పినవారు దినికి వక్రంబు వచ్చినగచ్చురు రెణ్డువడల ఎలెమువరులెములచె

22 సినదియు చన్ను విరివయి నాడువరు గల్గిన ఎళెములచెసినసెయుడు వను.

1. స్వస్త=స్వస్తి, శాసనారంభములో 'స్వస్తి శ్రీ' యనియున్నది. తెలుఁగు భాగము ప్రారంభించినపు డీమంగళవాచకమె శాసనలేఖకుఁడు ప్రయోగించెను.

2. ప్రిధివికల్లవపట్టణబున=పృథివీకల్లవపట్టణమున, ప్రాచీనాంధ్రశాసనములలోఁ బ్రథమావిభక్తిప్రత్యయము 'బు' గానె యున్నది. యుద్ధమల్లుని బెజవాడశాసనములో 'నెగిడీర్చెమఠంబు,' "అశ్వమేధంబునఫలంబు" అని ప్రయోగము లున్నవి. తరువాత నీరూపములె 'మఠము' 'ఫలము' అయినవి. ప్రిధివి=పృథివి, ఋకారమునకు, ఇకారసహితరేఫమె ప్రాచీనశాసనములలోఁ గలదు. ఇది యుచ్చారణలాఘవము ననుసరించి, శాసనలేఖకుఁడు వ్రాసియుండును.

శాసనపద్యమంజరి. శాసనము 2, 10, 41.

3. ఊరివారు కరిగళ్ళవడవరికి=గ్రామమున వెలసిన కరిగళ్ళవడవరు, కరిగళ్ళస్వామి యని దేవునినామము. శాస్త్రులవారీపద మీశ్వరునకె చెల్లు ననిరి. అటులే కరిగళ్ల, కఱిగంఠ కావలయును. ప్రాచీనశాసనములలో దేవునిపే రీవిధముననె గలదు.

"శ్రీపురుషోత్తమపట్ట[నము] చోడకణ్డగరాడ్వారికి" అని దేవునిపేరుగలదు.

South Indian Inscriptions Vol. V. No. 8, 15, 16, 17.

4. ఊరిస్వాముల్=గ్రామపాలకులు, ప్రాచీనాంధ్రశాసనములలో బహువచనప్రత్యయము 'ల్' గానె యున్నది. 'ఊరిస్వాములు' అనుటకు 'ఊరి

స్వాముల్' అనుటయె ప్రాచీనాంధ్రభాషాసంప్రదాయము.

సంవత్సరంబుల్ రాజుల్ } South Indian Inscriptions Vol. VI. No. 584.

5 ఇచ్చినస్త్తితి=ఇచ్చినట్టిస్థితి, అనఁగా వృత్తి. ఈస్థితి యనుపదము యుద్ధమల్లుని బెజవాడ శాసనములో రెండుపర్యాయములు వచ్చినది.

శాసనపద్యమంజరి. శాసనము 2.

6. రెణ్డువాడలపట్టనావురకు=రెండువాడలపట్టణనివాసులకు.

7. అరియు=పన్ను లేక కప్పము. యు సముచ్చయము.

తే. సఖ్యసంబంధములఁ జేసి చక్రధరుఁడు
క్రమముఁదును దక్కఁదక్కిన నృపతులెల్ల
నరియుఁబెట్టనివారలే రఖిలజలధి
వలయితక్షితిఁ బాండవులకుఁ బ్రీతి. సభా. ద్వి. ఆ. వ. 106.

"అరి యనఁ గప్పం బనఁగాఁ గరమునకుం బేళ్లు—ఆంధ్రనామశేషము.

నన్నయభట్టు పైయర్థమునందే యీపదమును బ్రయోగించెను.

8. దగు=ఇదియు నొకకరవిశేషము. తఱుగు, తగ్గు.

తఱుగు=Brokerage. South Indian Inscriptions Vol. I. Pages 155 & 110.

9. తెత్తెయు=ఇందు 'యు' సముచ్చయము. తెత్త కర్ణాటకభాషలో 'పన్ను' అని యర్థము.

తెత్త=Tribute or Tax. (Kittel's Dictionary).

10. సిద్ధాయంబు=సిద్ధాయము. ఇది యొకతీరువన్ను. ప్రాచీనశాసనములందుఁ జేర్పఁబడినది

"The said assembly shall not levy any tax other than 'Siddaya', 'Dandaya' etc."

Epigraphical Report 1918. No. 362 of 1917.

11. దణ్డు=దండము లేక దండాయము. ఇదియు నొక విధమైనపన్ను. 'సిద్ధాయంబు' అనుపదమున కర్థమును జూచునది.

'Dandam'— An Impost.

Madras Epigraphical Report 1912. No. 255 of 1911.

12. దసకారాధంబున=దశాపరాధమున. ఇది యొకపన్ను. అపరాధము =

Fine or Penalty అని Kittel's Dictionary లోఁ గలదు. పన్నులు చెల్లింపనిమొదల విధించు 'జుల్మానా' లేక 'పెద్దపన్ను' అయియుండును.

13. సవ్వబాదపరియారువు=సర్వబాధాపరిహారముగ. ఏమి పన్ను చెల్లింపనక్కఱలేకయే యని యర్థము. ప్రాచీనశాసనములలో 'సర్వకరపరిహారముగ' 'సర్వబాధాపరిహారముగ' అను నీరెండుపదములును బర్యాయపదములుగ నుపయోగింపఁబడినవి.

సర్వకరపరిహారము—South Indian Inscriptions Vol. V. No.90 91. Vol.VI. No. 114, 561, 568, 624.

సర్వపాదపరిహారం—Vol. VI. No. 561.

సర్వబాధాపరిహార(ం)—Vol VI. No. 558. (ఇదికన్నడశాసనము) Vol. VI. No. 624. (ఇది తెలుఁగుశాసనము.)

కర్ణాటశాసనసంపాదకులైన రైసు (Rice) దొరగారీపదమునకు 'Free of all imposts' అని యర్థమును వ్రాసిరి. చూడుఁడు.

Epigraphia Carnatica.—Vol.VI.K.P. No.38,39, 40 and 141. ఆశాసనము లేడు, ఎనిమిది, తొమ్మిదవశతాబ్దములనాఁటివి. మనశాసన మాకాలమునాఁటిదే.

14. ఊరుదాయసెసిఇచ్చి=గ్రామమును బంచి యిచ్చిరి. ఇచ్చట 'ఇచ్చి' సమాపకక్రియఁగా నెంతును. అసమాపకక్రియఁగా శాస్త్రులవారు పరిగణించిరి. దాయపదమునకుఁ బంచుట యని యర్థము.

దాయ=పంచుకొనఁదగిన—Brown's Dictionary.

దాయ=Partition, Gift లేక ఈవి. Kittel's Dictionary.

15. దినికి వక్రంబులేదు=దీనికి వక్రము లేదు. వక్రమనఁగా అడ్డు, ఆటంకము, విచ్ఛేదము, అనియర్థము. ఈపదము ప్రాచీనశాసనములలో బహుళముగఁ బ్రయోగింపఁబడినది.

వక్రమైలేని— South Indian Inscriptions Vol. IV. No. 1314.

16. వచ్చినవారు=వక్రమువచ్చినవారు. ఆటంకకల్పించినవారు.

17. గళరెని=కలరేని, ఉన్నయెడల.

18. ఊరిస్తితి=గ్రామవృత్తిని. పైనొసంగఁబడినస్థితి.

19. దప్పినవారు=పోఁగొట్టుకొన్నవారు.

20. దినికి=దీనికి.

21. వక్రంబువచ్చిన=అడ్డువచ్చిన, ఆటంకపఱిచిన.

22. గచ్చురు=ఈపదము 'గచ్చుకొను' అనుదానియందుత్పన్నమైనది. ఒక పక్షమువలంబించి యుండువారు, లేక, ఎదిరిపక్షమువారు అని యర్థము చెప్పవలెను.

గచ్చుకొను=To adhere, Cleave, Stick.—Brown's Dictionary.

23. రెణ్డువడల=రెండు వాడలయందలి

24. ఎలెమువరు=ఈపదమున కర్థము వ్రాయుటలో శాస్త్రులవారు పొరపడినారని నా నిశ్చితాభిప్రాయము. దీని కర్థము 'గ్రామాధికారులు' అని వారు చెప్పిరి. ఏలె+మువరు అని పదవిభాగము నొనర్చిరి. ముందు పదమునందలి 'లె' (లెముల) తప్పుగాఁ బడిన దని సెల విచ్చిరి. ఈశాసనమును జెక్కుటలో రెండుమూఁడుచోట్ల నక్షరములను జెక్కుట మఱచినస్థలములు గలవు వానిని ముందు సూచింతును. ఎల యనఁగా సాక్షి యని యర్థము. ఎలమునరు=సాక్షులు అని యర్థము చెప్పుకొన్న నెక్కువ సమంజసముగ నుండును. శర్మగారు 'ము' అనున క్షరము 'వు' గాఁ జదివిరి. అది 'ము' కాని, 'వు'గాదు ప్రాచీనశాసనములను జదివినచో, దానవిక్రయాదివిశేషములు పంచప్రధానులసమక్షముననో, కొందఱు సాక్షులసమక్షముననో జరిగిదానశాసనములు వ్రాయఁబడినట్లు తెలియును అట్లె యీశాసనమునుగూడ.

ఎల=సాక్షి-Brown's Dictionary.

25. లెముల=[ఎ] లెముల=సాక్ష్యముల.

2ô చెపినదియు=ఏమిరొమొనర్చినను నరియె.

27. చన్నుం=చెల్లుబడి యౌను. ప్రాచీనాంధ్రశాసనములలో నీయర్థమున నె ప్రయోగము గలదు.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించిన యుద్ధమల్లుని బెజవాడశాసనమును జూడుఁడు

"దీనిం జేబ్రోలు దేలెకు (వా) రతిరం బేలు (వా) రొణ్డుపోటిగొరగ (లు)ను బెట్టు వేరుగనుజ(ను)

ఈ'చన్ను'రూపము నన్నయాదులభాషలో లేదని శాస్త్రులవారి యభిప్రాయము. ఈప్రయోగ మీయర్థమునవె నన్నయభట్టు భారతములోనఁగలదు.

చం. కడుఁజనువాఁడునై పురుషకారియుఁ దక్షుఁడునైనమంత్రి పెం
పడరఁగ రాజపుత్త్రుల మహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్షమేర్పడఁగ నుండఁడు గా ధన మెట్టివారికిం
గడుకొని చేయకుండు నిజగన్నుతగర్వముదుర్వమోహముల్. సభా. 1-31

ఇందు 'చనువాఁడునై' అన్నపదమునకు 'చెల్లుబడికలవాఁడై', అనియె యర్థము.

28. విరిపయినాడువరు=వీరిపయుక్షమున నెక్కువసంగతులు దెలిసికొనఁ దలఁచిన వారు. నాడు అనుపదమునకు 'వెతుకుట' 'విచారించుట' 'కోరుట' అని కన్నడభాషలోను, అరవభాషలోను గూడ నర్థమున్నది.

నాడు:-To seek, inquire, desire greatly (Kittel's Dictionary)

29. గల్గిన=కల్గినచో, ఉన్నచో.

30. ఎళెయుల=సాక్ష్యముల.

31. చెసిన= చేసినట్టివారు. (సాక్షుల నామములు దీని తరువాతి భాగమునఁ గలవు.)

32. *సెయుఁచుసను=చేయుట చెల్లుబడియగాను. చన్ను, చను, సను సమానార్థకములె

ఇప్పటి కొకభాగము ముగిసినది. ఈభాగ మంతక్లిష్టముగ లేకున్నను, గొంత సుగమముగానే యున్నది. దీనితర్వాతి భాగ మింతకన్న కష్టతరముగా నున్నది. అర్థవివరణమును జూడనగును.

రెండవభాగము.

మూఁడవరేకు-రెండవప్రక్క.

23. మహానదియుల్ నరాళొక మహాసత్త్రముల్ విరాపరమహావదియుల్ గజ్ఞంబుసె
24. ల్లనసుపుల్ శమ స్త్రభువన శ్రీయకనడిరజు బద్ర పెరయ ఊరివనినవ్రసివర
25. వమ్యోతిమహానదిల్ వమ్యోతి మహాదిల్ వనికొళుచెనెరకపళ్చినవ్రసి
26 వమ్యోతిమహానదియుల్ నకల కొన్త్రకల్ సవ్యలోకశ్రీయమహాసత్త్రవల్

* సెయుఁడు. ఈ ప్రయోగము నన్నెచోడుని కుమారసంభవములోనున్నది.

కం. వేదాంతభారతపురా, ణాదులు సేయుఁడ్రొక పేర్మియనుచుం బొగడం
గా దెడ్డ నజుఁడు నోపని, వేదము లేర్పఱచె ననిన వేదవ్యాసుల్. అ. ౧. ప. ౧౭.

ఇట్లె 'సెప్పుఁడు'—

దగదా బుద్ధిసెప్పుఁడిది దప్పెకదా వన నీకుఁజూడఁగాన్. అ ౭. ప ౧౬౪.

27. పెర్గ్గాళ్ నిరవద్యమహాసర్త్గావళ్ పసిణ్డియుఙ్లు పెటన్దల చరువయ్య విష్ణువర్ధనమ
28. మహాసత్థవళ్ పసుత్తెవ్రుల కొన్డుకళ్ అచ్చపఙ్రవనియు కొన్డుకళ్ గజంబు నెల్థల
29. పడుపుళ్ ప్రిథిమిమహాసర్థ్గావళ్ పెటన్దళ్ పానికన్డిఅము కొళపడిపు విష్ణువర్ధన

నాల్గవ రేకు—మొదటిప్రక్క.

30. మహాసత్థవల కొన్డుకలు నిరవద్యప్రిథివికపడిరజుళ్ గుపవనమహాసబియుళ్
31. ముర్దకఞ్చికొళ్ రమిస్వరాప్రిథిమిమహాసత్థ్గావళ అపయజపువకొలకొణ్డు కళ్ కొరిస్థికొళ్.
32. కరికలప్రిథివిమహాసత్థవలకొన్డుకళ్ పన్దిమహాసబిలపడుపు శ్రీమహా
33. సత్థవళ సకలలోకశ్రయ్య ప్రిథివిమహాసర్థ్గావల దివకరయ్యపఙ్చు
34. కొళ్ శ్రీజష్టి పెన్దటఙ్గనాన్డు.

శ్రీశాస్త్రులవారు పడినశ్రమ యింతయు నీభాగమున కర్థము వ్రాయుటలోఁ గననగును. శాసనము పూర్తి కాలే దని వారియభిప్రాయము. శాసనమును బరిసమాప్తిని గావించి, శాసనాంతమున లేఖకుఁడు తననామములను వ్రాసికొనెనని నామనవి.

అర్థవివరణము.

1. మహాసబియుళ్ = మహాసభియుఙ్డఁ డైన. 'ళ్' బహువచనప్రత్యయము. గౌరవార్థకమున నేకవచనముననే ప్రయోగము. ఈపదమున కింగ్లీషులో 'Councillor' అని యర్థము కుదురును. మహానాడు అనఁగా 'A Council held by Headmen' అని Brown దొరవారి నిఘంటువులోపలఁ గలదు. మహాసబియుళ్, మహాబిళ్, మొదలయిన పదములు ముందటివాక్యములో వచ్చును. ఈపదములకర్థ మొక్కటియె యైయుండును. పల్లవపట్టన మహానాటి సభ్యులలో నొకరు లేక వారిలో శ్రేష్ఠుఁడు లేక నాయకుఁడు, గొప్పవాడు, అనియర్థము.
2. నరాళోక = నరాలోక, ప్రాచీనశాసనములలో 'ల' కు మాఱుగ 'ళ' యె యుపయోగింపఁబడినది. ఆకాలమునాఁటి యుచ్చారణము ననుసరించి, వ్రాఁతయు నట్లె యుండెను.

3. మహాపత్థవుళ్ =మహాపత్తువలు.

4. విరాపరమహానబియుళ్ =వీరపర్వమహానభియుజ్ఞలు.

5. గజ్ఞంబుసెల్లినదుపుళ్ =ఇక్కడ శాస్త్రిలవారు 'గజ్ఞంబు' అను పదమునకు 'గంజము' అనుగ్రామ మర్థమనిరి. ఈపదము 'గజంబు' అనియె తర్వాతివాక్యములో వచ్చినది-అచ్చట 'గంజబు' అని వ్రాయంబడలేదు. ఇచ్చట 'గజ్ఞంబుసెల్లినదుపుళ్' అను పదమునకు 'గజయూథములపై నధికారము గలవారు' అని యర్థమును జేసికొందును. 'Officers in Charge of Elephants.'

6. శమస్త =సమస్త.

7. భువనశ్రియ =భువనాశ్రయ, బిరుదవాచకము.

8. కన్నడిరజ =కన్నడిరాజు, కన్నడరాజు.

9. బగ్రపెరయు =భద్రపేరయ- ఇదియొకనిపేరు. పైపదములన్నియు, నీపురుషుని బిరుదావళి కాఁగలదు. ఇప్పటికొక్క వాక్యము ముగిసెను.

10. ఊరిపనిన =గ్రామకార్యమును, పనియనఁగా నియోగము, వ్యాపారము, వ్యవసాయము.

11. ప్రసివర=కష్టపడి, శ్రమపడి.

12. వయ్యెలి=ఈపదమున కర్థము 'నిర్వహింతురు' అని-గ్రామకార్యములను శ్రమపడి నిర్వహింతురు, లేక సాగింతురు. ఒయి, ఒయ్యు, వయా, వయ్యు,= To Conduct, To Convey. Kittel's Dictionary.

13. మహానబిళ్ =మహానబియుళ్ అనుపదమును జూచునది.

14. వయ్యెలి=నిర్వహించువారు కొనసాగించువారు.

15. మహబిళ్ =మహానబియుళ్, మహానబిళ్ అనుపదములను జూచునది.

16. పనికొళుచ నెరక=నియోగమును నిర్వర్తింపలేనియెడల-కొళు లేక కొళ్ళు అను పదమునకు To accept, to obtain, to meet with succe.ss buy or to undertake అని యర్థము.

17. పజ్చిన=విభాగించిన. ఇచ్చినస్థితి. మఱలఁబంచినచో ఊరుదాయచేసి,అను చోట 'పంచుట' యనియె యర్థమును జెప్పుకొంటిమి, కావున, 'పంచిన' యను.పదమునుగూడ నాయర్థమునందె గ్రహింపవలెను.

18. ప్రసి—కష్టపడి, శ్రమపడి. పదునొకండవ పదమును జూడుఁడు.

19. వయ్యోజి=నిర్వర్తింపఁగలవారు- మొదట పంచినస్థితి సరిగా నిర్వర్తింప లేనియెడల దానినే మఱల పంచి, మహాసభిజ్ఞులు ఆస్థితిని కష్టపడి నిర్వర్తింపఁగలవారు, కొనసాగింపఁగలవారు.

20. మహాసభియుళ్ =మహాసభిజ్ఞులు.

21. సకల=సమస్త; 'సకల' అనుపదమును శాస్త్రులవారు 'మరల' అని చదివిరి. ఈపదము 'సకల'యనిస్పష్టము. 'మరల' పాఠము సరియయినది కాదని శ్రీ వేంకటరమణయ్యగారియాక్షేపణలు సమంజసమైనవి. ప్రభాకరశాస్త్రులవారీయక్షరములఁ జదువుటలోఁ బొరపడిరని నామనవి.

22. కొన్దుకళ్ =కొన్దు+కళ్, కొన్దుకళ్ - ఈపదమునకుఁ బుత్రవాచకపరమైన యర్థమును శాస్త్రులవారు చెప్పిరి. "కొణ్డు" అనుపదమునకు యువ, చిన్న, చిఱుత, అనియర్థము. అఱవమున 'కుఱందై' కన్నడమున 'కోడ' తెలుఁగున 'కోడె,' 'కొండె,' 'కొంటె' పదములు దీనినుండియే పుట్టినయవి. కొణ్డు+కళ్ -కలసి,కొణ్డుకళ్ అయ్యెను. ఇదియే శిథిలద్విత్వముచే 'కొడుకళ్' 'కొడుక' 'కొడుకు' రూపములను బడసినది." అని ప్రభాకరశాస్త్రిగారు ఉత్పత్తి వికాసములను సూచించిరి. నాయభిప్రాయము 'కొన్దుకళ' అనుపదము నాయకుఁడు, ముఖ్యుఁడు అని యర్థమిచ్చునని- ఈపదము కొన్నిమళయాళశాసనములలో నాయకపరముగా నుపయోగింపఁబడెనని యాశాసనని వేదికలవల్లఁ దెలియుచున్నది. ఈకొన్దుపదమే 'కొండు' అయినది,కొండోన్-కొండన్ అనుపదముల కఱవమున నాయకుఁడనియర్థము. మళయాళశాసనములలో 'కుమారన్' 'కున్దన్' అనుపదములు నాయకులకు విశేషణములుగ నుపయోగింపఁబడినవి. 'కుమారన్ ఇయక్కన్' "కున్దన్ రామన్' వీరిరువురు నాయకులని యీపదములు గలశాసనముల వలనఁ దెలియుచున్నది. ఈ "కొన్దు" పదమె "కున్దన్" Travancur Archaeological Series. Vol.II. Page 147, 164, 154. అనుపదముతో సరిపోవుచున్నది. కావున ఈకొన్దుకళ్ అనుపదమునకు' 'నాయకులు' 'శ్రేష్ఠులు' అనునర్థమును జెప్పుకొనినచో సందర్భముగా నుండును. "కొన్దు=చంపు. దానినుండి 'కొట్రన్' అనుపద మగుననియుఁ జెప్పి, ఈపదమునకు 'చంపువాఁడు' వీరభటుఁడు=Warrior or Hero అటులనే అర్థవిస్తరముచేత నాయకుఁడు శ్రేష్ఠుఁడు కావచ్చునని శ్రీ. కె. నరసింగరావుగారు క్రిష్టియన్ కాలేజీ కన్నడ భాషాపండితులు సెలవిచ్చిరి.

23. సవ్వలోకాశ్రయ=సర్వలోకాశ్రయ. 24. మహాసత్థవళ్=మహాసత్త్వులు.
25. పెద్దళ్=పెద్దలు. 26. నెరవద్య=నిరవద్య, నెరవాది, నేర్పరి.
27. మహాసత్థవళ్=మహాసత్త్వులు.
28. పసిణ్డిముడ్లు= పసిఁడి=బంగారము, ముడ్లు అనఁగా అధికారి 'ముడియర్' అనఁగా 'Supervisor' అని యర్థము. కోశాగారాధిపతి యని యీపదమున కర్థము. ఈ'ముడి'పద మీయర్థమునందె కొన్నిమళయాళశాసనములను జూడనగును.
29. వెటన్దలచరువయ్య=వెటందల చరువయ్య. ఇది యొకని పేరు. ఇప్పటికి మఱియొకనినామము ముగిసెను. పైపదము లన్నియు నితని బిరుదావళిగా గ్రహింపవలెను. 30. విష్ణువర్ద్ధనమహాసత్థవళ్=విష్ణువర్ధనమహాసత్త్వులు.
31. పసుత్తేవుల=పసుత్తేత్రపుల, 32. కొన్డుకళ్=నాయకులు, అధికారులు.
33. అచ్చుకుణ్డవనియు=అచ్చుకుడ్డవనియు, 'వని'పదమునకు తోఁట యని యర్థము. ఈపదము సహితము 'పసుత్తేత్రపుల' పదమువంటిదె యగును. ఇంకను బరిశోధించుచున్నాను
34. కొన్డుకళ్=ఈపదమున కిదివఱకే యర్థము సూచింపఁబడినది.
35. గజంబుసెద్లలనడుపుళ్=శాసనములో 'గజంబు' అనియె స్పష్టముగా నున్నది. కావున నీపదమునకు గ్రామపరమైన యర్థమునుగాక, మృగవాచకముగా నర్థమును జెప్పుకొనవలసియుండు నని తలఁచుచున్నాను.
36. ప్రిథివి=పృథివీ. 37. మహాసత్థవళ్=ఈపదమిదివఱకు చాలసార్లువచ్చినది.
38. వెటన్దళ్=వెటఁదల.
39. పొనిక=పొనికయనువాఁడు, వెటందల పొనికయనువాఁడు. ఇప్పటికి మఱియొకవాక్యము ముగిసెను. ముగ్గురపేరు లింతవఱ కుదాహృతములైనవి.
40. న్రిఱముఃకొళనడుపు=ఇదియొక ఉద్యోగవిశేషము. వెటన్దళ్ అను పదానంతరము సాక్షినామమును జెక్క మఱచినాఁడేమొ యని యొకసందేహము గలుగుచున్నది. అట్లయినచో 'పొనిక న్రిఱముకొళనడుపు' ఏకపదమై యుండి, 'గజంబుసెద్లల నడుపుళ్' వలె, నొక యుద్యోగవిశేషమై యుండును. ఇంకను బరిశోధించుచున్నాను.
41. విష్ణువర్ద్ధన=విష్ణువర్ధన. 42. మహాసత్థవల=మహాసత్త్వులయొక్క.
43. కొన్డుకళ్=నాయకులు, ముఖ్యులు.

44. నిరవద్య=నిరవద్య, నిరవాది, నేర్పరి.

45. ప్రిథివికనదిరజుల్=పృథివీకన్నడరాజులు.

46. గునవనమహానవియుళ్=గునవనమహానభిజ్ఞులు.

47. ముద్దకఞ్చిగాళ్=ముద్దకంచి యనువాఁడు. ఇచ్చట మఱియొకవినామము ముగిసెను. 'కఞ్చి' యిట్టి సంయుక్తాక్షరములో రెండవయక్షర మేవర్గమునకుఁ జెందినదో, యావర్గాంతానునాసిక మె మొదటివర్ణముగ వ్రాయుట ప్రాచీనశాసనలిపిసంకేతము. ఈశాసనములో 'రెణ్డు' 'దణ్డి' 'పసిణ్డి' 'కఞ్చి' 'పెటన్దళ్' అనుపదములు రెండు, దండు, పసిండి, కంచి, పెటందల, అని యెడిపదములకుఁ బూర్వరూపములు.

48. రమిస్వరా=రమేశ్వరా, [ప]రమేశ్వరా. చాళుక్యబిరుదావళిలో 'పరమేశ్వర'యనునది యొకటి; శాసనలేఖకుఁడు'ప'యనునక్షరమునువదలివేసెను.

49. ప్రిథివిమహాసత్థ్వళ=పృథివీమహాసత్త్వల.

50. అపయజనువకాల=ఈపదమున కర్థము గుదురుటలేదు. శాస్త్రిలవారీపదమును రెంటిగా విభజించి, వానిని మనుష్యుల పేర్లనిరి. ఇది యొక్కటియే పదము. ముందువచ్చు'కొణ్డుకళ్'అనుపదమునకు విశేషణ మైయుండును.

51. కొణ్డుకళ్=కొన్డుకళ్, కొణ్డుకళ్ సమానార్థకములైన పదములు. ఈపదమునకు 'కొణ్డుక' 'కొడుక' అని పదవికాసమును జెప్పి, తుదకు పుత్త్రుఁడని యర్థమును జెప్పుటకన్న, కొన్డు, కొణ్డు, కొండు, కొంచూళ అని నాయకపరమైన యర్థమె యిక్కడ సమంజస మని నామనవి.

52. కొరిన్థిగాళ్=కొరిన్థికులను వారు, వీరెవరో తెలియదు. పరిశోధించుచున్నాఁడను. 53. కరిగల=కరిగళ్ల. 54. ప్రిథివి=పృథివీ 55. మహాసత్థ్వల=మహాసత్త్వల. 56. కొన్డుకళ్=అర్థమిదివఱకె వివరింపఁబడినది.

57. నన్దిమహానవిలవడుపు=నందిమహానవిలనము, ఇదియు నొక యుద్యోగవిశేషము. 58 శ్రీమహాసత్థవళ=శ్రీమహాసత్త్వలు.

59. సకలోక=సకలలోక, ఇచ్చట 'ల' అను నక్షరమును వదిలివేసినాఁడు.

60. ప్రిథివి=పృథివీ. 61. మహాసత్థ్వల=మహాసత్త్వలు.

62. దివకరయ=దివకరయ్య అను పేరుగలవాఁడొకఁడు. ఇప్పటికొక్క వాక్యము ముగిసెను. వీనితో నైదుగురు సాక్షులైనారు. ఈయయిదుగురు కరిగళ్ళవాడనాయకులేమొ? కొన్ని ప్రాచీనశాసనములలో గ్రామనాయకులను జెప్పుటయుఁ గలదు.

నకరపువాడనాయకులు South Indian Inscriptions Vol. V. No. 103.

63. కణ్పుకొళ్=అయినుగురు దివకరయ్యతో నైదుగురైనారు. లేదా, ఊరు 'దాయచేసి యిచ్చుట' ఊరిస్థితినిపంచియిచ్చి తత్కార్యమును, నిర్వహించుట కొడంబడినవారు.

64. శ్రీజప్తి పెన్దట్ల జ్ఞాగన్దాన్ద= శ్రీజప్తి పెందటడ్ల గండఁడు, వీఁడె, శాసన లేఖకుఁడు. ఈగండఁడెవఁడో సార్థకనామునఁ డని తలఁచెదను. పండితులోక గండఁడై, భాషకే యర్థము గుదురక దొర్లాడునపుడు లేఖన బాధలు గూడ సమకూర్చిన వుండఁడు. వీనిని గొండాడఁదగును. వీఁడప్రమత్తుఁడని ప్రభాకరశాస్త్రులవారిచ్చిన యోగ్యతాపత్రము సరియైనదని నాయభిప్రాయము. వీని యజాగ్రత్తను గనిపెట్టిన శాస్త్రులవారభివందనీయులు.

ఈశాసనమును జదువుటలోను, అర్థవివరణములొ పంగుటలోను, శ్రీ ప్రభాకరశాస్త్రిలవారు పడినశ్రమ యింతయని చెప్పనలవికాదు. శ్రీ సోమశేఖర శర్మగారును వేంకటరమణయ్యగారు వ్రాసిన విమర్శనములకుఁ బ్రత్యుత్తరమిచ్చుటలో శాసనపరిశోధనమునకన్న నెక్కువశ్రమను గాంచిరి. నాకుఁ దెలిసినయర్థము నిచ్చితిని. శాస్త్రులవారిచ్చిన యర్థమునకును, దీనికిని, వ్యత్యాసముగలదు. ఏది యొప్పొ, యేది తప్పొ, నిర్ణయించుటకుఁ దగిన పండితులు, విమర్శకులున్నారుగదా! శాసనపూంధభాష కెంతోముఖ్యమైనది. దీనినిజదివి సరియైనయర్థమును దీయువఱ కాంధ్రపండితులు నిదురపోవకుందురుగాక! నేనును బరిశోధనమును విడువనొల్లను.

---

(1) పట్యొతి - ఈ పదమునందలి 'ఆ' కారము అర్ధాంగీకతలేనియకారము.

(2) మహామహోపాధ్యాయ, ప్రాక్తనవిమర్శవిచక్షణ, కర్ణాటప్రాచ్యవిద్యావైభవ, రావుబహదర్ శ్రీమాన్ నరసింహాచార్యులవారు, 'కొన్డ' 'పెడి' పదముల కీయర్థమును దెలిపిచ్చిరి. వారికి నేను సర్వదా కృతజ్ఞుఁడను.


"'కొన్డ' అనుపదము ప్రాచీనకన్నడభాషలోలేదు. కాని 'కొన్డ' అనునది అఱవభాషలో 'కొళ్' అను పదమునం దుత్పన్నమై 'పంపఁగా' అని యర్థమిచ్చును 'కొన్డ' అనఁగా కొండయని యర్థము. 'కొన్డన్' అనుపదమునకుఁ గొండనాయకుఁ డని యర్థమును జేసికొనవచ్చును. అఱవభాషలో 'కొణ్డన్' కొంకన్, కొళుకన్ అనుపదములు ఈసందర్భములో సరిపోల్పనగును."

పెడి = ఈ పదమున కఱవభాషలో 'గొప్ప' యనియర్థము."


పెద్దనదుపుళ్ = గొప్పయుద్యోగస్థులు అను నర్థము చెప్పుకొనవచ్చును.

అహదనకరశాసనము.


మూఁడవ రేకు - మొదటి ప్రక్క.



మూఁడవ రేకు - రెండవ ప్రక్క.



నాల్గవ రేకు - మొదటి ప్రక్క.



ఆర్తరక్షామణి.

— వడ్డాది సుబ్బారాయఁడుగారు- రాజమహేంద్రవరము. —

మ. తనజన్మంబునకుం బ్రయోజన మరద్దైతేయునాశంబ కా
వున, నక్కార్యము నిర్వహిల్లుటకు దా భూగర్భముం జొచ్చి వ
చ్చినదారిం జనె, దుష్ప్రవాదపుమిషన్ సీతామహాదేవి, నీ
మను వెల్లన్ విరహవ్యథన్ గడచె; రామా! యార్తరక్షామణీ. 82

మ. కరుణం బొందెనొకో మహాపురుషునాకారం బటంచున్ మదిన్
స్ఫురియించున్, భవదీయ మౌనచరితంబుం గాంచినన్, జానకీ
విరహం బొందక ముందు తండ్రి మృతిన్ భీమాజి సౌమిత్రి ము
ష్మరపున్మార్భను నెంతవందురితి; రామా! యార్తరక్షామణీ. 83

శా. తారంబుల్ వగడాలు లోనగుమణుల్ దా మగ్గి నై బుగ్గి, ని
త్యారోగ్యం బొనగూర్చు రోగులకు; నీ వారాటముం బొందుచున్
నీరాజ్యప్రజకష్టముల్ దొలఁచి శాంతిన్ సేమముం గూర్చి, తా
హా! రా జన్మడి సార్థకంబుగను; రామా! యార్తరక్షామణీ. 84

మ. మనుజుల్ దుష్టులబాధ తేడ్లకడ సామాన్యంబుగాఁ జెప్పికొం
ద్రనయం; బట్టులు మొఱ్ఱవెట్టెను నె తిర్యగ్జంతు లెందేనియున్?
శునకోక్తిన్ విని శిక్ష చేసితివి భిక్షున్; నీమహీపాలనం
బనుకూలంబు సమస్తజీవులకు; రామా! యార్తరక్షామణీ 85

శా. ఏనాఁ డేలెనొ భారతక్షితి చిరం బేకాతపత్రంబుగా
నానందాంబుధి నీఁద ధాత్రిజ, లయోధ్యం బొల్చి నీమూర్తి, పే
రీనాఁ డట్టులె హృత్పవించ మఖిలం బేలున్, రఘుశ్రోరుణ
మ్మానాస్థానిని గొల్వఁదిద్ది; రఘురామా! యార్తరక్షామణీ. 86

శా. నీయారణ్యనివాసపుంగుఱుతులన్ నేఁడుం గనుంగొంద్రి వే
నా? యేకం బగుదృక్షు హాయనము నాస్యంబందు, నంభోధి వ
త్యాయామం బగుసేతు, విశ్వ సతమున్ దృద్ధివ్యతామానుష
త్వాదయోగం బెఱిఁగింప సాక్షులును; రామా! యార్తరక్షామణీ. 87

మ. బహుధా నీహృదిఁ జేసె వేదనలపాల్ పాపిష్ఠుఁ డారావణుం;
డహితున్ వానిని బుత్రమిత్రసహితం బట్లాహవక్షోణిలో

విహతుం జేసి, తదీయవిక్రమములన్ విం చెంతొ శ్లాఘించి; తీ
మహీయందుం గుణమే గ్రహించెదవు, రామా! యార్తరక్షామణీ. 88

మ. తలిదండ్రుల్ గలబిడ్డలుం బలెను భక్తవ్రాతమే భారమా
దల శోకంబును లేక లోకమున సీతామాత నీవిర్వురున్
గల రన్నమ్మిక నోలలాడుచు మహానందాబ్ధి, జీవించుఁ జు
మ్మలజ ల్లిన్న చెలుంగ కొల్లపుడు; రామా! యార్తరక్షామణీ. 89

మ. అమరశ్రేష్ఠముఖార్చితా! దశరథక్ష్మాభర్తసత్పుత్ర! సం
యమియాగారినుబాహుజీవహ! యహల్యాశాపమోక్షకృ! శ
ర్వమహేష్వాసనభంజనా! జనకజాప్రాణేశ్వరా! జామద
గ్న్యమనోగర్వహశౌర్యధుర్య! రఘురామా! యార్తరక్షామణీ. 90

శా. నీచారిత్రము క్షీరనీరధి; యటన్ నీసద్గుణంబుల్ మణుల్;
నీచుల్ రాక్షసు లందులో మకరముల్, నీవే మహావిష్ణువం;
దాచంద్రాననసీత తత్తనయ; నే నాసక్తిమైఁ దద్రసం
బాచాంతిం బానరించుచుం దనియ; రామా! యార్తరక్షామణీ. 91

మ. మును వర్ణించితి నందనందనశతంబున్ "భక్తచింతామణీ"?
యని పాడించితి వెన్నఁ; గష్టమునఁ "గృష్ణా! యాపదుద్ధారకా"
యని నుడ్వించితి పిమ్మటన్; ముదిమి సర్వాఘాపహం బౌట, న
న్ననిపిం తీభవదాఖ్యతారకము; రామా? యార్తరక్షామణీ. 92

మ. ముదిమిన్ వెండియుఁ దోఁచు శైశవగుణంబుల్ దేహి, కన్నాట, ద
ప్పదు; చిన్నప్పుడు నీదువ్రమోలఁ జిఱుతల్ వాయించుకొం చింపుగాఁ
బదముల్ పాడుచు నల్పితిన్ భజనమున్; వార్ధక్యమం దీగతిం
బదముల్ నీవి భజింతు మత్కవిత; రామా! యార్తరక్షామణీ. 93

మ. నరలోకప్రభుకొల్వునల్పి బలిమిన్ మత్ప్రాయపున్నాళ్లఁ, ద
ద్వరలాభంబును బొందుచున్ ముదిమిఁ ద్వత్పాదంబులం గొల్చెదన్
బరలోకప్రభు వౌట నీకొలువునం బాటిల్లినన్ మెచ్చు, నే
మరలం గొల్చుట గల్గ దేప్రభువు; రామా! యార్తరక్షామణీ! 94

మ. చరమావస్థను గాశిఁ బ్రాణికుడిపార్శ్వం బెత్తుఁ బై కొందు ర
క్షరణిన్ దారకనామ! వృద్ధదశ రాఁగా గౌతమీతీరస
త్పురమౌ రాజమహేంద్రమందు హృదయంపుందమ్మి నీపదంకమున్
మరలేఁ; సంస్మృతితంతువుం దునుము; రామా! యార్తరక్షామణీ. 95

మ. వయసుల్ పోయిన భోగభాగ్యవిభవైశ్వర్యాదులం బుచ్చువాఁ
డయినన్, లోకులకష్టనష్టముల నెట్లాతం డెఱుంగంగలాఁ
డు? యువత్వంబుననుండి యిక్కటులు గోడుల్ గన్నరా వేల్పు! సం
శయ మొందన్ గుఱిపెట్ట నీకడను; రామా! యార్తరక్షామణీ. 96

మ. హృదయజ్ఞుం డగునీదుసమ్ముఖమునం దేనేల వాక్రువ్వఁగాఁ?
బదముల్ విన్నగఁ జెల్ప లేనిదెసకుం బాలయ్యె భావంబు; త్వ
త్పదముల్ గొల్చుట చిత్తశాంతికొఱకున్ భద్రాప్తికిం గాదె? శ
ర్మద! తల్లాభము సంఘటింపఁగదె; రామా! యార్తరక్షామణీ 97

మ. ఒకయాలోక్కులఁ గొక్కవల్లినుప్రశంసోక్తిం గనంజాలునే
లిక వేల్పెవ్వఁడు నీవెకాక? బొమకల్పిం, గాకిరాకాసి, వా
లికిఁ దమ్ముం డిట సాకిరుల్; భవము దూలింపన్ నిరుల్ ముక్తినా
యకు భక్తిం గొలుతుర్; దృతీయ మిడు; రామా! యార్తరక్షామణీ. 98

శా. పాపాల్ గొన్నిటి బుద్ధిపూర్వకముగాఁ బ్రేరణం గొన్ని, తా
ర్క్యాపత్తుల్ మరలింపఁ గొన్నిటి నిటుల్ నైకప్రకారంబులన్
మాపుల్ రే పొనరించి, నేఁడు మయిపై మైలం దొలంగించుకో
నాపంబుంబలెఁ, గంటి నీపదము; రామా! యార్తరక్షామణీ. 99

శా. కైకేయీగుణదూషణోక్తులు, భవత్కార్యప్రశంసోక్తు లీ
వాకర్ణింపను నీవు లేమిఁ బరనిందాత్మస్తుతుల్ సహ్యముల్
నీకుం గామి యెఱింగియుం జరిత, నీ నైత్తున్ ననుం దూఱుకొం
చాకృత్యంబు క్షమింపు దీనుఁడని; రామా! యార్తరక్షామణీ. 100

మ. ప్రతియాగంబును గాచుటో, భవధనుర్భంగంబు గావించుటో,
పితృవాక్యప్రతిపాలనార్థ మడవిం బెక్కేండ్లు వర్తించుటో
సతికై సంద్రముగట్టి శాత్రవుతలల్ చక్కాడుటో, కూర్మితు
ల్యత భక్తప్రజఁ బ్రోచు టేభరము? రామా! యార్తరక్షామణీ. 101

మ. గుడులుం గోపురమండపంబులును నీకున్ బాత్రముల్ సావడుల్
దొడవుల్ లోనుగ నెన్నియో పరమభక్తుం డొచుఁ గల్పింప నె
క్కుడు వెచ్చించుటఁ బాదుషాహిధనమున్ గోల్కొండలోనం జెఱం
బడు నీదాసుని గాసి మానుపవె; రామా! యార్తరక్షామణీ. 102

మ. ధనమున్ రక్షణసాధనంబనియె కాదా, లక్ష్మిఁ బెండ్లాడి ప్రో
తనపాయస్థితి, విష్టపత్రయకుటుంబా! శక్తుఁడే నిర్వహిం

వను సంసార మకించనుండు దినమేఁ ? భక్తాళి విప్పచ్చరం
బనుఘోరాపద కంటఁబెట్టకుము; రామా ! యార్తరక్షామణీ. 103
మ. హాలసంబంధము నీకు, నీయనుఁగుటిల్లాలైన వైదేహికిం,
గల దంచుర్ విసవచ్చినందునను, నేఁ గావించెదర్ డెందపుం
బొలముర్ నాయది నీయధీన; ముచితంపుందోహదం బిచ్చి, ని
ర్మల ! పండింపవె ముక్తిపంట; రఘురామా ! యార్తరక్షామణీ. 104
శా. దైతేయారివి మర్త్యుఁ డైతి వని నిర్ ధ్యానించుచుం గూర్కక ప్రేఁ
గై తోఁచెర్ క్షణ మస్మదీయ మగుకాయం బర్ధరాత్రంబు; మ
చ్చేతోబ్జంబుగఁ జొచ్చి తీ వనుచు నేఁ జింతించి, నాలోన వే
లాతీతం బగుహర్ష మొందితిని; రామా ! యార్తరక్షామణీ. 105
మ. భవదీయామలనామవర్ణములు నేఁ బత్రంబుపై వ్రాసి రెం
డవనీలంబులు యుష్మదద్భుతమనోజ్ఞాకారభావంబుతో
సవిశేషం బగుభక్తిఁ గాంచుటతి భావ్యం బస్మదానందనం
భవ మయ్యెం బ్రతిబంధకం బకట; రామా ! యార్తరక్షామణీ. 106
మ. *స్వరముల్ హల్లులు నోష్ఠ్యముల్ విడి, హరిశ్చంద్రేత్చరిత్రర్ నిన్నర్
దొరఁగావించి రచించి కొంత, యది యెందో నష్టమైపో, భవ
చ్చరితం గూర్చినకుందమాల యనుదృశ్యంబుం దెలింగించి నే
మరలం బల్కితిఁ దృప్తినొంద కిది; రామా ! యార్తరక్షామణీ. 107
శా. నీనామంబు గలంతకాలము విలం దీకొంపుబిూ నీకృతిర్;
భానుండుర్, సితభానుఁడున్, భగణముల్, పంచోరుభూతంబులుర్,
గానన్ రాని మహాలయంబులెటఁ, దద్గాఢాంధకారంబునం
దైనర్ నామము నీది పొన్పడదు; రామా ! యార్తరక్షామణీ. 108
శా. నీతోషించినరీతిఁ బల్కితిని బున్నెంబబ్బఁ బావంబువో,
నోతండ్రీ ! తొలుకబ్బముం జదివి, యార్యుల్ వల్లె నాలించియుర్

పాఠాంతరము.

మ. * చరితం బాదిమచక్రవర్తిది నిరోష్ఠ్యమ్ముంగ మున్నే నిమం
దొరఁగావించి రచించి కొంచె, మది యెందో నష్టమైపోఁ, ద్వదు
త్తరవృత్తోత్తమకుందమాల రసవంతంబుం దెలింగించి, బా
మల భక్తిర్ శతకం బిదల్లితిని; రామా ! యార్తరక్షామణీ.

చేతోహ్లాదులు త్వచ్చరిత్రలు; కృపం జేకో మదీయం గృతిన్,
ఖ్యాతంబుల్ గలవే, యిదే లపక; రామా! యార్తరక్షామణీ. 109

మ. జననీ! క్ష్మాసుత! మంగళంబు; భరతా! శత్రుఘ్నుఁడా! లక్ష్మణా!
హనుమా! యంగద! జాంబవంత! రవిపుత్రా! నీలుఁడా! మంగళం;
బనఘస్వాంతవిభీషణా! దనుజరాజా! మంగళం; బార్తులన్
మనుపం బుట్టినశ్రీశ! మంగళము; రామా! యార్తరక్షామణీ. 110

మ. వరపద్మాదిమహాస్వరూబ్ధివిధు సుబ్బారాయవాణీసుధా
ఝరసమ్మిశ్రభవత్పవిత్రచరిత స్వాదిష్టసిద్ధౌషధం
బురసంబున్ భవహంబుఁ ద్రోలెడుజనంబుల్ నిత్యజీవంబునం
బరమానందముఁ బొంద నీ వరము; రామా! యార్తరక్షామణీ. 111

మ. శకవర్షంబుల వేదభూతవసుభూసంఖ్యన్ దదాంగీరసన్,
మకరంపున్నెలఁ గృష్ణపక్షదశమిన్ మందాఖ్యవారంబునం
దొక పద్యంబు రచించి, మానసమునన్ యుష్మత్కృపాలబ్ధి నీ
యకలంకార్థకృతిన్ ముగించితిని; రామా! యార్తరక్షామణీ. 112

మ. పరమప్రీతిని మాత సీత, తన గ్రీవం బెట్టుముక్తామణీ
సరమున్, మున్ మరుదాత్మజుం డరసి మెచ్చుండయ్యె నం చందు; రీ
పరి, నూటుం బదుమూఁడుపద్యమణులన్ సంస్తుత్యమున్ జూచెనా,
హరివర్యుం డతఁ డేమిచేసెడునొ? రామా! యార్తరక్షామణీ. 113

గద్యము. ఇది శ్రీపరమేశ్వరప్రసాదసమాసాదితసరసకవితాధురంధర, పండిత ప్రకాండపరిషద్బహూకృత, "కవిశేఖర" "సూక్తిసుధానిధి" బిరుదాంకిత, పద్మాదిసాధువంశక్షీరనీరాకరరాకాసుధాకర రాఘవామాత్యపౌత్ర హరితస గోత్ర, పవిత్రగుణకదంబ లక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూరపరాజప్రధాన తనూభవ, విబుధవిధేయ సుబ్బరాయనామధేయప్రణీత మార్తరక్షామణి సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.

అంగీరస సం. మాఘ బ ౧౦ ఆదివారము.

క్రీ. శ. ౧౯33 సం. ఫిబ్రవరి నెల ౧౯ తేది, ఆదివారము.

పరమగురుప్రశంస.

—:అనిపెద్ది జగన్నాథశాస్త్రిగారు, కొవ్వూరు.:—

శా. శ్రీకల్లూరికులాబ్ధిశీతకరు నిస్సీమానుభావార్జిత
శ్లోకుం గొల్చెద రాజ్మహేంద్రనగరాస్తోకాంగ్లవిద్యాలయా
నేకచ్ఛాత్రగురుప్రసిద్ధవదు నిర్ణిద్రాంధ్రగీర్వాణశి
క్షాకూలంకషపాండితీమహితు వేంకట్రామశాస్త్ర్యాహ్వయున్.

చ. వరగుణమండనుండు జనవంద్యపవిత్రచరిత్రుఁ డంబికా
వరచరణారవిందనిరవద్యనిరంతరభక్తిభావనం
భరితుఁడు శబ్దశాస్త్రబలవంతుఁడు వేంకటరామశాస్త్రి నా
పరమగురుండు తచ్చరణపంకజయుగ్మము నాత్మఁ గొల్చెదన్.

సీ. తన మహాశబ్దశాస్త్ర జ్ఞానమహిమంబు, తనజ్యోతిషజ్ఞానధారణంబు
తనదు వేదాంత విద్యాపటిష్ఠత్వంబు, తనకున్న సత్కవిత్వప్రసక్తి
తనయాంధ్రభాషావిదాంవరధర్మంబు, తనయనేకగ్రంథ దర్శనంబు
తనమహోపాధ్యాయ ఘనతరబిరుదంబు, తనయజయ్యత్వనిర్ధారణంబు
సకలదిశలను బ్రకటింపఁజాలె నౌర, ఘనత మీరు గుప్తార్థప్రకాశికా మ
హోత్తమగ్రంథనిర్మాణ మొనరఁజేసి, ప్రథిత కల్లూరి వేంకటరామశాస్త్రి.

మ. ఒకశాస్త్రంబునఁ బాండితీమహిమఁ జేరొందంగఁ బెక్కబ్దముల్
సకలాయాసములోర్చి సద్గురులనిచ్చల్ గొల్చినన్ గాని వ
న్నెకురాఁజాలరు సర్వవిద్యల గడించెం బూర్వపుణ్యంబుమే
రకు శ్రీ వేంకటరామశాస్త్రివరుఁ డౌరా! యెట్టిపుణ్యాత్ముఁడో!

చం. తనయులు సర్వసద్గుణవతంసులు రాజకళావిశారదుల్
తనసతి సత్పతివ్రత సుతాతిలకంబనసూయ యల్లుఁడున్
గొనములఁబ్రోవు శిష్యులలఘుల్ సఖులుత్తము లిట్టిభాగ్యవ
ర్ధనునికి సంఘటిల్లె సమరత్వము వేంకటరామశాస్త్రికిన్.

గీ. ప్రథిత కల్లూరి వేంకటరామశాస్త్రి
ముఖ్యశిష్యులు దక్షిణామూర్తిశాస్త్రి
సత్తములు నేఁ బ్రశిష్యుఁడ సకలజనులు
నన్ను ననిపెద్ది శ్రీజగన్నాథుఁడండ్రు.

క. ఒకనాఁ డటు కర్ణోత్పలు,నికొడుకు మృతుఁడైన నెఱిఁగి నీతివిదుఁడుమం
త్రికుమారుఁడు నృపసుతుచే,తికి నూపుర మిచ్చి యంతఁ ద్రిప్పఁగఁబనిచెన్.

క. అమ్మెద నని చూపుము తెగ, నమ్మకు మఱి దీనిజాడ లడిగిన నీచి
త్తమ్మునఁ గలఁగక నా కీ, సొమ్మిచ్చెను గురుఁ డటంచుఁ జూపుము నన్నున్.

సీ. అనవుడు నొఁగాక యని పురంబున కేగి యంగడి నమ్మఁజూపంగ నొకతె
మనపాప సొమ్మని మంత్రికిఁ జెప్పిన నాతఁడు సొమ్ముతో నతనిఁ బట్టి
పృథివీశుముందఱఁ బెట్టినఁ గలుషించి చెప్పరా యిది యెట్టు చేరె ననిన
నే మ్రుచ్చుఁగాను మీ కీజాడఁ జెప్పెద బంటుల నా వెంటఁ బనుపు మనుచుఁ
గొందఱా రెకులనుదోడ్కొనుచువచ్చి, నాకుసొమ్మిచ్చినీగురునాథుఁడనుచుఁ
జూప వారలుమదిఁ గడుఁజోద్యమంది,యట్టి వేషంబునకు సంశయంబునొంది.

క. ఓగురునాయక యీ సొ,మ్మేగతి నినుఁ జేరెఁ జెప్పనేతె మ్మనినన్
జోగులము మేము మాకట, రాఁగూడదు గాన రాజు రమ్మనుఁ డిటకున్.

క. అతనికిఁ జెప్పెద మనవుడు, నతివేగమ యేగి వార లటు వినిపింపన్
క్షితిపతియును మఱి నతివి,స్మితుఁడై చను దెంచి కపటసిద్ధుని మ్రోలన్.

క. వినతుఁడై యున్న యాతని, గనుఁగొని నీపీట దంతఘట్టకుసుత డా
కిని వై యీమసనములో,నను రాత్రులు దిరుగు నది దిగంబర యగుచున్.

క. ఈరాత్రి నీకుమారుని, మారిమసఁగినట్లు చంపి మలయఁగ నేనా
ఘోరాతిశూలనిహతిఁద,దూరుస్థలి నొంచి చరణ మొడియఁగ నెగసెన్.

క. కాలు విదిర్చిన నందియ, కీలెడలినఁ బుచ్చుకొంటి క్షితినాయక యే
స్త్రీలను జంపరు గావున, నాలలనను వెడలనుపు మంతియ చాలున్.

క. అనవుడు వెరఁగంది భయం,బున మంత్రితనూజసౌధమున కంగనలం
బనిచి తొడపైఁ ద్రిశూలం,బునఁ బొడిచిన యట్టులున్న *పోటులు దెలిసెన్.

గీ. తెలిసి శోకరోషకలుషుఁడై యారాజు, మగిడి పురికి నేగి మంత్రికూఁతు
దయ్యమనుచుఁ బ్రజలు దలఁకఁగా వెడలఁగొ,ట్టించెఁ జూడనిదికడింది యనుచు.

శా. ఆకన్యామని దుఃఖమూలమునఁ బ్రాణాంత్యంబు చింతింపఁగా
నాకాశీపురరాజపుత్రకుఁడు వ్యక్తాకారుఁడై తన్నన
శ్లోకం బార్చుచు †వెజ్జుజోగిఁ దనయిష్టుంగా నెఱింగించి య
స్తోకం బా నిజరాజ్యముం దెలుపుచుం దోడ్తెంచు నేగెం బ్రియన్. గీ

*భూపతిదెలిసెన్ †వైద్యజోగి.

క. తదనంతరంబ యొక నా,ల్గుదినములకు దంతఘట్టకుఁడు సతియును దా
మదిఁ *గూఁతుశోకదహనము,పొదివినఁబరలోకమునకుఁబోయెం బెలుచన్.

క. ఆపాపము గడపటఁ గా,శీపతిపుత్రుండొ యతనిచెలికాఁడో యీ
భూపాలుఁడో వీరలలో, నేపురుషుం డొందుఁ జెప్పు మెఱిఁగినకొలఁదిన్.

సీ. ఎఱిఁగి చెప్పకయున్న నిప్పుడే నీతల పదివ్రక్కలై పడు నిది నిజంబు
కావునఁ జెప్పుమా నావుడు నిఁక నూరకుంట మోసం బని యుర్వీవిభుఁడు
కామాతురుం డౌచుఁ బ్రేమ రాకొమరుండు †తనపనిఁగాఁ జేసికొనుటతగవు
సచివసూనుఁడు నిజస్వామికార్యమునకు మర్మంబు సేయుట ధర్మపథము
తలవరులచేత వానివర్తనము లెల్ల, మొదలఁ దెలియక యదినిజంబుగఁ దలంచి
చేసెఁగావునదురితంబుచెందుఁ బ్రభుని, రాష్ట్రకృతమైనపాపంబురాజుఁ బొందు.

క. అనవుడు బేతాళుఁడు న,మ్మనమునఁ గొనియాడి యతని మౌనత్యాగం
బున నిలువక యెగసి రయం,బునఁ జని తరుశాఖఁ దగిలెఁ బూర్వస్థితితోన్.

వ. ఇట్లు విడిపించుకొని పోయిన. ౬౪

క. ఆనరపతి క్రమ్మఱఁ జని, పీనుఁగు క్రియ వీఁపుమీఁదఁ బెట్టుకొని చనం
గా నొకకథ నెపమున న,మ్మౌనము విడిపించి యతఁడు మగుడం బాఱెన్.

వ. ఇట్లు మొదలికథంబోలె సారెసారెకుం గథలు చెప్పి మఱుఁగులైన సదుత్తరంబు లందుచుం బరికించుచు నిరువదియేనుమాఱులుదాఁక రాకపోకలనలయించి యతనివివేకంబునకు స్థిరోద్యోగంబునకుం బరిణమించి బేతాళుండు మే లొనగూర్పం దలంచి. ౬౬

క. నరనాథ సర్వలక్షణ,పరిపూర్ణుఁడ వంచు నిన్ను బలిసేయ మదిం
బరికించి కపటభిక్షుకుఁ, డరుదుగ ననుఁ దోడితేర ననుపుట గంటే. ౬౭

గీ. నన్నుఁగొంచు నేగ నిన్నునుసాష్టాంగ,మెఱఁగుమనినమ్రొక్క నెఱుఁగఁదొల్లి
నేఁడు నిన్నుఁ జూచి నేర్చెద నిప్పుడు, మ్రొక్కి చూపు మనుము మోసపోక.

క. ఇటు మ్రొక్కుమనుచుఁ జాఁగినఁ, దటుకున నడిదమున వాని తల ద్రెంచి సము
త్కట మగు ననలములో నొ,క్కట వైవుము సిద్ధులెల్ల ‡గతివడునీకున్.

చ. అనవుడు నట్ల యియ్యకొని యాతని మూఁపునఁ బెట్టుకొంచు దె
చ్చిన మది మెచ్చి వాఁడు మును సెప్పిన రీతిని మ్రొక్కుమన్న నే

---

* గూఁతుశోకదహనంబున † తనదానిగా ‡ గనఁబడు.

రనిక్రియఁబల్కిన న్నతి ధరం బ్రణమిల్లిన వానిమస్తకం
బనువునఁ ద్రెంచి పావకున కాహుతిగా నొసఁగించి సిద్ధుఁ డై. ౨౦
గీ. ఆత్మరక్షణాధ్యుఁ డగువాని నటు వేల్చి, నంత భూతనాథుఁ డతని మెచ్చి
యెవ్వఁడైనఁ దలఁపు మేవచ్చి నిల్చెద, సిద్ధు లెనిమిదియును జెందు ననియె.
క. సుర లటు పేర్కొని విద్యా,ధరరాజ్యము గలుగ నొసఁగి తద్గుణముల క
చ్చెరు వందుచు నేగిరి భూ,వరుఁడును బేతాళుననిపి వచ్చెం బురికిన్.*
శా. ఈసామర్థ్యము నేర్పుఁ దెంపు ఘనిమాధీశత్వము న్లేక నీ
కీసింహాసన మెక్క రానె మదిలో నీక్షింపు మా యన్న ను
ల్లాసం బెల్లఁ దొఱంగి తద్గుణగణశ్లాఘాపరుం డౌచు ల
జ్జానంగవ్యథఁ గ్రమ్మఱం జనియె భోజక్ష్మాపతుం డింటికిన్. ౨౩

— ముప్పదిరెండవబొమ్మకథ. —

క. తదనంతరంబ యా ము,ప్పదిరెండవబొమ్మ మొఱఁ బడ మిను మని స
మ్మదమున నిఁకఁ బల్కెఁ గునని, మదిలోఁ దలఁదలఁచియుకోఁ నుము ఱునాఁ డెలమిన్.
క. సన్మునిహృదయారాధితుఁ, జిన్మూర్తిఁ గృపావిశేషు శేషాభరణు
న్మన్మథమదగజకేసరి, జన్మజరామృత్యురహితు సర్వేశ్వరునిన్. ౨౪
క. డెందంబునఁ దలఁపుచు నం,క్రందనమణిపీఠ మెక్కఁ గడఁగెడు నెడ నా
కందువ నిలిచిన బొమ్మ వెం,పం దిన్నని నగవుతోడ జనపతిఁ బలికెన్. ౨౫
చ. వలదన నేల యిట్టి దురవస్థలఁ బొందఁగ నేల నీకు భూ
తలమున విక్రమార్కుగతి ధర్మము సత్యము సాహసంబు ని
శ్చలముగ నిల్పలేని మనుజప్రభుఁ డీదెస మెట్టఁ జూచినం
దలఁపులు నిష్ఫలంబు లగుఁ దత్త్వ మెఱుంగని బుద్ధి నిన్నిటన్. ౨౬
చ. అతని గుణక్రమం బెఱుఁగు మత్స్య భుజాబలభీమసేనుఁ డా
తతరణకౌశలార్జునుఁడు ధర్మయుధిష్ఠిరుఁ డార్తరక్షణా
చ్యుతుఁడు కృపాదిలీపుఁ డరిసూదనభార్గవుఁ డర్థబోధవా
క్పతి విభవామరేంద్రుఁ డనఁగా నతఁ డుజ్జయినీపురంబునన్. ౨౭
చ క్రతువు లనేకము ల్నడిపి గౌరవ మేర్పడ నుర్వి సప్తసం
తతులును నిల్పి వేదనినదంబులు విప్రగృహంబులందు నం

*ఈకందమునకు మాఱుగా, క. అనిన నట్లు విక్రమార్కుండు సంకల్పసిద్ధుండయ్యెఁగావున- అని యొక ప్రతిలోఁ గలదు.

తతముఁ జెలంగ దీను లతిదానముల న్నెగడంగ ధర్మసం
గతి మెఱయించె రాజ్యవికారము లెవ్వియుఁ జెందకుండఁగన్. ౭౯

చ. కఱవులపే రడంచి యుదకంబుల నెప్పుడు నర్ణవాకృతిం
జెఱువులు నిండియుండఁ దమసీమలఁ దప్పక నాల్గుజాతులుం
దఱచుగ ధర్మము ల్నెఱపఁ *దస్కరజారుల నప్రమత్తత
న్నెఱయఁగనీక సజ్జనులు మెచ్చఁగ శాశ్వతకీర్తికాముఁ డై. ౮౦

ఉ. అంబుజమిత్రు వంశ మని యార్యులు సన్నుతి సేయఁగా సము
ద్రంబులు నాల్గుమేర లగు ధారుణి యంతయు నేలుచుం బ్రతా
పంబున రాజు లెల్లఁ దన పంపు చరింపుచుఁ గొల్వఁ గార్యఖ
డ్గంబుల వైరులం దునిమె గట్టిగ సత్యము నిల్పికోరికన్. ౮౧

సీ. సత్త్వంబునను మహైశ్వర్యంబుగా గెల్చి వసుధేశులను నాత్మవశులఁ జేసి
వరరత్నకనకాది వస్తువు లన్నియుఁ దనసొమ్ముగాఁ జేసికొని యతండు
హయమేధములు మొదలైన యాగములందుఁ గూడి దేవతలెల్లఁ దోడుపడఁగ
బడుగులు వేఁడినఁ బ్రాణంబు లైనను వంచింప కొసఁగెడు వ్రతము వట్టి
సర్వదిక్కులందుఁ జాటించి యర్థులఁ, గూడఁ దిగిచి వారు గోరినట్ల
యాళ్య సర్థమును యథోచితంబుగ నిచ్చి, శాసనంబుగఁ శక మొనర్చె.

వ. భువిలో నభూతపూర్వంబు నద్భుతంబు నగుకృత్యంబు శకం బనంబడుఁ
దొల్లి జరుగు శ్రీరామశకంబు యుధిష్ఠిరశకంబు నణంచి నిజశకంబు నిల్పిన
నందానందాది సంవత్సరాద్యమ్మున విక్రమార్కశకంబై చతుర్లక్షజ్యోతి
శ్శాస్త్రగతిప్రవర్తకం బయ్యె ౮౩

గీ. నడుమ శాలివాహనశకంబు గలిగియుఁ, జెసక యుత్తరమునఁ బుడమిలోన
నెన్నిచూడఁ బదియు నెనిమిదివేలేఁడు, లతనిశకము రూఢిసలరఁగలదు. ౮౪

క. ఈపాటి మహిమ గుణములు, నీపాలం గలిగె నేని నేఁ డెక్కు వృథా
టోపంబులు వల దని యో, క్ష్మాపాలక నిన్ను మాన్పఁ జలమో ఫలమో.

క. అని చెప్పి మఱియు నాతని, మన మలరఁగఁ బలికె నిన్నిమాటలు మానే
ర్పున నతనిమహిమ కొలఁది, †న్వినిపించితి మింతె కాక నీవల్పుఁడవా.

క. నరనారాయణులనఁగాఁ, బరఁగెడు హరిమూర్తు లుర్వి ఫల్గునదామో
దరులై పుట్టిరి నాఁ డా, నరుఁ డతఁడై పుట్టినాఁడు నరవరతిలకా. ౮౫

---

* దస్కరజాతుల † వినిపించినవింతే సేమి.

క. ఈకలియుగమున విద్యల, కేకడఁ జేపట్టు లేమి యొఱఁగి పలికి వా
ణీకామిని వినిపించిన, నాకములభవుండు సెప్పె నచ్యుతుతోడన్. ౮౮

*గీ. అచ్యుతుండు విద్య లైశ్వర్యమునఁ గాని, మెఱయవచుఁ జెప్పి యొఱుఁగఁ గలుగ
నరునిఁ బుట్టఁ బంచె నరపతిత్వము గోరి, యతఁడు నవని నీవనై జనించె.

క. నరునకు నారాయణునకు, నరయఁగ భేదంబు లేదు హరి యొక్కఁడు న
య్యిరువురయీ వగుఁ గావున, వెరవుగఁ బరికింప నీవ విష్ణుఁడ వనఘా.

క. ఈపుణ్యుని నినుఁ జూచిన, శాపావధి గలిగెఁ గల్మషం బడఁగెఁ గులో
ద్దీపక! "నావిష్ణుః పృథివీపతి" యనుకీర్తి నీకు విహితం బయ్యెన్. ౯౧

చ. అన విని చోద్యమంది వసుధాధిపుఁ డప్పటి శాపకారణం
బొనరఁగఁ జెప్పు మెవ్వ రని యుత్సుకుఁడై తను వేఁడినం గ్రమం
బున నది క్రమ్మఱం బలికె భోజనృపాలక! పార్వతీసఖి
జనులము నేము దేవి కనుసన్నల దగ్గతి గొల్తు మెప్పుడున్. ౯౨

క. ఒకనాఁ డేమును నయ్యం, బికయును విశ్రాంతి కేగి శుకపికభృంగ
ప్రకరపరితోషకర మగు, నొకవనమున విరులు గోయుచున్నెడ వేడ్కన్.

సీ. కన్నుల విని గాలిఁ జెన్నొందు నందియు యడుగుఁదమ్మికి బెడఁగడరఁ జేయ
నందిని నులికించు పెందోలు హాంబట్టునై వడి నునుపారఁ గాసినోసి
తలఁచినయంత నె వలపులఁ దలకొల్పు వెలిపూఁత మేనెల్లఁ గలయఁబూసి
జక్కవకవ శెదురెక్కుడా రేవెలుఁ గెలమితో జడలపై వెలుఁగుచుండ
విసము మెడనుండియును దీపి¶ వెలికిఁ దోఁపఁ, గేలశూలంబు ఫణిపతిలీల మెఱయ
మిండజంగమైయామంచుఁ గొండకూఁతు, నెదుటికరుదెంచె ముక్కంటి చదురులాఁడు.

క. ఆచందము గనుపట్టం, జూచిన యావేళ మనసిజుఁడు మున్నుఁ దెగం
జూచి తనకమ్మఁదూపుల, మాచిత్తములెల్లఁ గరఁచె మానము లెడలన్.

క. పులకించెఁ జెక్కు లలికం, బుల లేఁజెమరొత్తె నధరముల నద రొదవెన్
వలువల గనయము లూడెం, †బలుకమఱచియుంటిమేము ప్రతిమలమాడ్కిన్.

క. ఆతతి నయ్యంబిక మా, చేతోగతు లెఱిఁగి కనలి చెలిమికి వెలిగా
భూతలమునఁ ‡బుత్తళు లై, చైతన్యము లుడుగుఁ డనుచు శాపం బిచ్చెన్.

---

* అచ్యుతుండ విద్యలైశ్వర్యమునఁ గాని, మెఱయవచుఁ జెప్పి రొయుఁ గలిగి
యవనిబుట్టఁబంచె నాహరియిపుడు నీ, వైజనించినాఁ డవనిపాల.

¶ దీప్తి † బలుకన్నఱచుంటిమేము ‡ బ్రతికలై.

ఉ. ఆక్రియ శాప మిచ్చిన భయంబున నందఱ మాత్మ లజ్జ ర
త్తాక్రియనన్ని పాత ముసుగంబును త్రైవడిఁ గామినిక్రియో
పక్రమ మానెనం దెలిసి పార్వతికిం బ్రణమిల్లి తల్లి మా
కేక్రియ శాపమోక్ష మగు నింత దలంచుట మాతృకృత్యమే! ౯౮

మ. అనుచుం బ్రార్థన చేసిన న్వని కృపాయత్తాత్మయై మీరు కాం
చనపాంచాలికలై జనించుఁ డొక ప్రస్తావంబునం బుణ్యవ
ర్తనునిం జెప్పఁగ వాక్యసిద్ధి యగుఁ దత్కాలంబు మీశాపమో
చనమౌఁ బొందని పీడుకొల్పిన మనస్తాపంబునం బిమ్మటన్. ౯౯

వ. ఒక్క మాతే భూలోకంబునకు రానోడి, మూసం ప్రార్థన విశ్వకర్మనిర్మితం బగు నయ్యింద్రసింహాసనంబున నున్నుండి పదంపడి భూమికి వచ్చి యీ యుత్తమ నాయకు గుణకథనార్థమై నిన్నిన్ని మాటలు వారించితిమి. నా పేరు శృంగారతిలక యనం బరఁగు, వీరలు జయయు ను, విజయయు, మలయావతియు, ననంగసంజీవనియు ను, గంధర్వసేన యుఁ, బ్రభావతియు, సుప్రభయు, సంభోగనిధియు, సుభద్రయుఁ, జంద్రికయు, గురంగనయనయు, ననంగధ్వజయు, నిందువదనయు, విలాసరసికయుఁ, గోమలియు, సౌందర్యవతియు,లావణ్యవతియు, లజ్జావతియు, నిందుమతియు, జనమోహినియును, విద్యాధరియు, హరిమధ్యయు, సుఖప్రదాయినియుఁ,ప్రబోధవతియు, మలయవతియు, హంసగమనయు, నంగసుందరియు, సుకేశియుఁ, జతురికయు, వామాంగియుఁ, దలోదరియు, *నను పేరులు గలవారని యెఱుంగు మిట్టి మేమును- ౧౦౦

క. బొమ్మలమై యీమణిపీ,ఠమ్మున బహుకాలముండి డస్సితి మని చి
త్తమ్ములఁ బొగులఁగ మాభా,గ్యమ్మున నీతోడ మాట లాడంగలిగెన్.

క. కష్టంబు వీడె నీకే,యిష్టం బది వేఁడు మిచ్చెద మనినన్
సాష్టాంగ మెరఁగి భోజుఁడు,హృష్టుండై పలికె వారిహృదయము లలరన్.

క. మీకృప సంపద లన్నియు, నా కుండఁగ నేమి ప్రార్థనము భవదీయా
లోకము గలిగెను బుణ్య,శ్లోకుఁడ నైయుండఁ గంటి లోకులు పొగడన్.

క. అని వినయోక్తులు పలికినఁ, గొనియాడుచు నిలిచి రాజకుంజర నీచే
సిన యుపకారమునకు నే, మని ప్రత్యుపకృతి యొనర్ప నర్హము మాకున్.

---

* మనోహారియు, మానవతియు, పద్మపాణియు, నీలవేణి, శుకవాణియు, పులినశ్రోణియు, నిరుపమయు నను పేరులు ప్రత్యంతరములలో నున్నవి. వీనిం జేర్చిన ౩౨ నకు మించినవి.

చ. సకలకళాప్రవీణుఁడవు సజ్జనరక్షణదక్షిణుండ వం
ధకరిపుభక్తిశీలుఁడవు దానవినోదివి సర్వభావభా
వకుఁడవు విష్ణుమూర్తివి దివానిశముం గవిపాళికార్థిగా
యకనుతిశాలి వుర్వీపతి వల్పుఁడ వా భువి భోజభూవరా! ౧౦౬

శా. నీ కేవాంఛయు లేకయున్న వినుమా నిన్నవ్వఁ డీక్షించినర్
మాకిష్టంబు సరస్వతీవిభవ మామర్త్యుండు వేపొందు, వా
కాప్రీతుండై విలసిల్లఁ జేసెదము భూపాలాగ్రణీ నీయశం
బాకల్పంబుగ నొప్పఁగాత జనలోకానంద మై సాంద్ర మై. ౧౦౭

సీ. కన్నులయ్యును బండికన్నులయ్యును జంద్రసూర్యులెవ్వనికడసొంపుగనిరి
సుతుఁడయ్యురథముపైసూతుఁడయ్యునుసురజ్యేష్ఠుఁడెవ్వనికడశ్రేష్ఠుఁడయ్యెఁ
దల్పంబునయ్యు నాకల్పంబు నయ్యు నాగేంద్రుఁ డెవ్వనికడ నెన్నఁబడియెఁ
బదమయ్యు మస్తకాస్పద మయ్యు నాకాశమధ్య మెవ్వనికడ మహిమ కెక్కె
నట్టి యుభయమూర్తి హరిహరనాథుండు, దేవదేవుఁ డిష్టదైవ మగుచు
నెరయఁ బ్రోచుఁగాత నీకొల్వువారల, భూజనేంద్రభూజ భోజరాజ. ౧౦౮

క. పర్యాప్తంబుగఁ గథలీ, మర్యాద నివ్వన్నయట్టి మానవునకు నౌ
దార్యంబును దెగువయుఁగాం, భీర్యమ్మును బ్రియమునయముఁ బెంపువహించున్

మ. అని దీవించి యుమాశభిజనులు దివ్యాకారసంపత్తి సొం
పున నాకాశమున న్మెఱుంగులక్రియం బొల్పారనుల్లాసపం
జనితప్రౌఢవచోవిలాసముల నాశ్చర్యంబు రెట్టింప నా
జనులెల్లం దముఁ జూడఁగాఁ జనిరి భోజశ్రేష్ఠు నగ్గించుచున్. ౧౦౯

శా. భోజేంద్రుండును నక్కరాజు హృదయాంభోజంబులోఁ గాంచి ని
ర్వ్యాజం బై విలసిల్లు యత్నమున విద్వత్సన్నిధిన్ దానిపైఁ
దేజోమూర్తిఁ ద్రిలోకవంద్యుని *మహాదేవు న్ననున్ నిల్పి త
త్పూజాలబ్ధ వరప్రసాదమహిమన్ భూమండలం బేలఁగన్. ౧౧౦

శా. సద్యోనిర్ణయ వాదులు న్సరసులు †స్సంగీతకావ్యక్రియా
విద్యావంతు లనంతశిల్పరచనావిజ్ఞానులు న్సర్వసం
పద్యోగ ప్రథమానకీర్తియుతులు న్భామామనోరంజనా
హృద్యాకారులుఁ బుణ్యవర్తనులు నై యేపారి రుర్వీజనుల్. ౧౧౧

---

* మహాదేవున్నిలుపన్నిల్పి. మహాదేవుం దగన్నిల్పి † సంగీతవాద్యక్రియా.

మ. అనుచుం జెప్పిన నద్రిజాత మిగులన్ హర్షించి యోదేవ యే
నును బూర్వంబునఁ గొంత వింటిఁ బిదప న్నాత్మప్రసంగంబున
న్వినిపింపంగతి నేఁడు విస్తరముగా వింటి న్మహావీరుఁ డా
తని సామర్థ్యము నీ ప్రసాదమునఁ జిత్రం బయ్యె మృత్యుంజయా. ౧౧౨

క. *నా కోరిన కథ లెల్లను, నేకతమునఁ దెలియ నానతిచ్చితి దేవా
యీ కలియుగపర్యంతం, బీకథలు ప్రసిద్ధి కెక్కు నిట నీకరుణన్. ౧౧౩

మ. ‡అని యీరీతి నుమామహేశులకు సాంద్రానందసంధానమై
వినినం పై కవిసమ్మత ప్రకృత మై విద్వన్మనఃపద్మ జీ
వన మై పావన మై మహాసనకథాద్వాత్రింశి కర్ణామృతం
బన నెల్లప్పుడుఁ జెల్లుఁగాలి భువిలో నాచంద్రతారార్క మై ౧౧౪

శా. అంభోరాశిజలప్రపూర్ణవిహృతివ్యాసక్తచిత్తాంబుజం
గుంభీసంభవముఖ్యసర్వమునివాగ్గుంభస్తుతారంభునిన్
జంభారాతిసమీహితాయసమహాస్తంభాంతసంభూత సం
రంభాటోపవిదారితారివరుఁ బ్రహ్లాదప్రతిష్ఠాపరున్. ౧౧౫

శా. బాణాగారముఖాభిరక్షణగుణప్రారబ్ధ యుద్ధక్రియా
క్షీణోపేంద్రసుహృత్త్వకృత్యుని దృఢాంగీకారసన్మానిగీ
ర్వాణాధీశసమర్చితాంఘ్రియుగళు న్వామాంగవిన్యస్తశ
ర్వాణీమగ్నమనోంబుజుం ద్రిభువనావష్టంభునిన్ శంభునిన్. ౧౧౬

మాలిని. నవహిమకరజూటా నందితామర్త్యకూటా
జవనవృషభవాహా శంఖచక్రాంకదేహా
ధవళనిజశరీరా దానవధ్వంసకారా
శివమురరిపురూపా శిష్టదృష్టస్వరూపా. ౧౧౭

గద్యము. ఆదిరాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశసర్థామధామ త్యాగనాగార్జున కర్ణాట ద్రవిళాంధ్ర మహారాష్ట్ర భూపాలరూపనూపురసుందరచరణారవింద ననదప్రోలిపురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ శ్రీకొలని వెన్నయామాత్య పౌత్ర హరితసగోత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజ విరచితం బయిన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు బేతాళహరణంబును, బద్మావతి యితిహాసంబును, విక్రమార్కుని యష్టసిద్ధిసంసిద్ధియుఁ దన్మహాసామర్థ్యంబును, బొమ్మలశాపాగమనమోక్షప్రకారంబును దదీయ నిజస్వరూపప్రాప్తియు నన్నది సర్వంబును ద్వాదశాశ్వాసము.

---

* నా కోరినకోలఁదినియీ, ‡ అనుచుం బార్వతికిఁ జెప్పెఁ గావున నరేంద్రానందసంధానమై త్రిభువనవ్యాపారపారీణునిన్.

ఆంధ్రసాహిత్యపరిషత్తు—ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజావారు. పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

కీ. శే. రాణీ చిన్నవాయ వేంకట సుభద్రయ్యమ్మ జగపతిబహద్దరుగారు.

కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయఁడుగారు. (కోశాధ్యక్షులు.)

పెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ. ,,

చిలుకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., యల్. టి.

దర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. ఎల్.

అరికి వేంకటామయ్యగారు.

కేశవరపు రామరాజుగారు.

కోకా వేంకటసుబ్బారావు నాయఁడుగారు.

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పిళ్ళారిసెట్టి రంగబ్రహ్మరావునాయఁడుగారు.

కాకినాడ—ఆంధ్రసాహిత్యపరిషత్తులో వెలకుదొరకు గ్రంథములు.

1	విప్రనారాయణచరిత్రము-చదలువాడ మల్లయ్యకవి	రు	0	8
2	కవిజనాశ్రయము-వేములవాడ భీమకవి ...	...	0	10
3	చంపూరామాయణము-ఋగ్వేదికవి వేంకటాచలపతికవి	...	1	0
4	నీతిసీసపద్యశతకము-తాళ్ళపాక పెదతిరుమలార్యుఁడు ...	...	0	2
5	జ్యోతిశ్శాస్త్రసారము-శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	...	0	8
6	జ్ఞానప్రసూనాంబికాశతకము-శిష్టుసర్వశాస్త్రికవి ...	...	0	2
7	సర్వేశ్వరశతకము-యథావాక్కుల అన్నమయ్యగారు ...	...	0	2
8	యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము- జ. రామయ్యపంతులుగారు	...	0	8
9	కావ్యాలంకారచూడామణి- విన్నకోట పెద్దయకవి ...	...	0	8
10	చంద్రభానుచరిత్రము-తరిగొప్పుల మల్లనకవి ...	...	1	0
11	అకారాద్యముద్రిత గ్రంథసూచిక ...	...	0	8
12	ప్రాకృతభాషోత్పత్తి-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు		0	12
13	శివతత్త్వసారము-మల్లికార్జున పండితారాధ్యులు ...	...	0	12
14	Defencc of Literary Telugn జయంతి రామయ్యపంతులుగారు		0	8
15	శివరాత్రిమాహాత్మ్యము-శ్రీనాథమహాకవి ...	...	0	12
16	ఆర్యభాషావిభాగము-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	8
17	Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు	...	0	4
18	ప్రాస్వరంగములు-కొత్తపల్లి సూర్యరావుగారు ...	...	0	8
19	నారసింహపురాణము—ఉత్తరభాగము-హరిభట్టు ...	...	1	0
20	మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ ...	...	0	8
21	జైమినిభారతము-వచనము-వేంకటకృష్ణప్పనాయఁకుఁడు	...	0	14
22	కాళిందీకన్యాపరిణయము (రెండుభాగములు) అహోబలపతి	...	1	4
23	రెడ్లనాటి రెండు శాసనములు ...	...	0	4
24	ఆంధ్రధాతుమాల—చిన్నయసూరి ...	...	0	12
25	శాసనపద్యమంజరి ...	...	0	12
26	శతకసముచ్చయము (ప్రథమభాగము) ...	...	0	12
27	పరిషత్పుస్తకభాండాగారము. (ద్వితీయభాగము) ...	...	0	8
28	సూత్రాంధ్రవ్యాకరణములు—చిన్నయ్యసూరి ...	...	0	8
29	రసాభరణము—అనంతకవి. ...	...	0	8
30	చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము) ...	...	0	8
31	ఉత్తరరామచరిత్రము-జయంతి రామయ్యపంతులుగారు	...	1	0
32	షోడశకుమారచరిత్రము-వెన్నెలకంటి అన్నయ ...	...	0	8
33	అమరుకము-ఆంధ్రము-జయంతి రామయ్యపంతులుగారు	...	1	0
34	సాంబోపాఖ్యానము-రామరాజురంగప్పరాజు ...	...	1	0
35	హంససందేశము-కల్లూరి వేంకటరామశాస్త్రిగారు ...	...	0	2
36	శతకసముచ్చయము (ద్వితీయభాగము) ...	...	0	10
37	రాయవాచకము ...	...	0	8

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanada